విడిప్రతి ౧ కాణా

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును.

సం॥ చందా రూ. ౬ Thursday 12—9—1935 అర్ధ సం॥ చందా రూ. ౩

ట్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౦. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ భాద్రపద శు॥ ౧౫ గురువారము ౬ ఆబాన్ ౧౩౪౪ ఫ. సంచిక ౩౫.

అఖిలభారతసాహిత్యపరిషత్తు

భావకవి రామమూర్తి పంతులుగారు

ఇంతలో హిందీప్రచారకులు ఒకదానిని స్థాపించి దానిద్వారా ఇండియాలోని యితర భాషలలోని నవీన వాఙ్మయమును నంతయు హిందీయందు పడవేయు ఏర్పాట్లు చేయుదురట. మన ఆంధ్రులకు గూడా ఆహ్వానాలు వచ్చినవి. రాకపోదురు. మన ఆంధ్రులు నడుము బిగించుకొని రంగప్రవేశములో ముందుకే వెళ్లుదురు. కొంతకాలమునుండి ఆంధ్రులలో నొక ఆందోళన బయలుదేరినది. హిందీవల్ల తెలుగునకు అపకారమా ఉపకారమా అనేదే ప్రశ్న. గాంధీగారు హిందీని ఆశీర్వదించినారంటే సమస్య యింకా కొంచెము ప్రాముఖ్యమైనదన్న మాట. గాంధీగారి వాక్యాలన్ని మనకు వేదవాక్యాలు. అందుచేతనే ఆంధ్రులకు సంకోచము నున్నది. గాంధీగారి యుద్దేశము పవిత్రమైనదనుటలో సందేహము లేదు. వారెన్నడో గాను స్వరాజ్యానికి హిందీని రాష్ట్రీయ భాష చేయవలెనని యాలోచించినారు. స్థూలముగా చూచిన హిందీకన్న వేరేభాష అఖిలభారత వ్యవహారభాషగా నుండునట్లు కనుపించదు. ఎందుచేతనగా ఆభాష మాట్లాడువారు [illegible] కోట్లు. ఆభాషరానివారు దానిని ఈ నెలలలో నేర్చుకొన గలుగుదురట. ఈకారణము నిజమైనదైన హిందీని ఒప్పుకొననివారు చాల సంకుచితాభిప్రాయాలు కలవారనియు, దేశహితము కోరనియు, దురుద్దేశము కలవారనియు అనవలసినదే.

కాని

[illegible] కోట్ల మాట నిజమా. ఈ [illegible] కోట్లలో మహమ్మదీయులు చేరినారన్నమాట. మరియు హిందీ మాతృభాష కానివారున్న మాకు హిందీ వచ్చును అని చెప్పుచున్నవారును చేరియుండవచ్చును. మహమ్మదీయులకును హిందీకి నేమి సంబంధము సంక్రాంతికి పీర్లపండుగ కేమి సంబంధమో అంతే! మహమ్మదీయుల భాష ఏమి? వారికొక భాషయుంటే దానిర్ణయించుటకు. సుమారు ౭ కోట్ల మహమ్మదీయులలో పఠానులు, అరబులు, రోహిలాలు, పింజారీలు, లబ్బేలు, మాపిలాలు, ఈరానులు, మేయిమనులు, మున్నగువారు కలరు. వీరందరి భాష ఒకటి కాదు. వీరు అరబీ, ఫార్సీ, తెలుగు మళయాళము తమిళము, మరాఠీ, బంగాలీ, ఉర్దూ మాట్లాడుచున్నారు. అయినను వీరిలో సంఖ్యాబలము ఉర్దూ మాట్లాడుచున్నారనుట ఒప్పుకొనదగిన యంశమే.

అయితే

ఉర్దూ-హిందీ రెండును నొకటేనని కొందరు హిందీవాదులు కొందరు అతి మాటాడుచు పలుకుచున్నారు. కానివిమర్శముగా చూచిన అది సరిగా కనబడదు. హిందీ లిపివేరు ఉర్దూలిపివేరు అయితే నేమంటారా? ఉర్దూ అక్షరములు హిందీలో లేవు. హిందీ అక్షరములు ఉర్దూలో లేవు. ఉర్దూలోని కిరునాలుకతో ఉచ్చరించే "ఖాఫ్, ఖే, గైన్, జే, ఫే, వంటివి హిందీలో లేవు హిందీలోని "శ, ఢ, ఋ, ఙ, ఞ, ణ, ళ, ఇతర వ్యంజనములు అనేకములు ఉర్దూలో లేవు. లేనందుచేత ఒక భాషలోని పదము లింకొక భాషలో విపరీతముగా నుచ్చరించుటలో విపరీతార్థము నిచ్చును.

హిందీలోని "అప్రతిబంధ" అను పదమును ఉర్దూలో "ఉపరతిబంధ" ముతో ముడిపెట్టి శృంగారముగా నుచ్చరింతురు. ఋగ్వేదమును రగ్వేదమందురు. పినాకపాణిని "పీనేకపానీ" అనగా త్రాగేనీళ్ళు అను నర్థములో నుచ్చరించి పిల్లకన్న పలుచన చేసినారు.

ఇవి చిల్లర భేదములు. కాని భాషలు రెండును నొకటేయని యెందురు? ఒకదానిలో సంస్కృత పదములు సంపూర్ణముగా నుండును. ఇంకొకదానిలో అరబీ ఫార్సీ పదములు సంపూర్ణము. ఉభయులును దినదినము దూరముగా పోవుచున్నారు. పోయినాక, తులసీదాసు రామాయణముగాని కబీరుదాసు కీర్తనలు గాని ఏ ముసల్మానుకూడ ఒక పద్యమునకు కూడా అర్థము చెప్పలేడని ఘంటాపథముగా చెప్పగలను. గాలిబ్ పద్యములను హిందీవారు గ్రహము చేసుకొనలేరు. సాధారణముగా హిందీ మాస పత్రికలలో వచ్చు వ్యాసములను జదివిన ఆంధ్రులకు కన్నడమెంత అర్థమగునో అంత అర్థము ముసల్మానుల కగును.

అయితే కొందరు హిందీ గాంధ్రప్రియులు, ఈభేదమును వితండవాదార్థము కల్పించబడినదే కొని భావించినంత భేద మీరెండు భాషలకు లేదనియు, ఉభయభాషాజనులు ఇంతలో సులభము చేసుకొందురనియు, హిందీవారు సంస్కృతమును, ఉర్దూవారు అరబీఫార్సీలను సంబంధిపలు. అమవాస్య ముసల్మానులకు నూటికి ౫౦ పాళ్లు తగ్గించుచు ఉభయులు ఏకలిపిని అంగీకరించితే కలహాలు అనవాదు లేచ్చును ఆయిపోయినది అంతా తక్షణమే మాలదులకగానే ఆయినది కాని ఎవ్వరూ ఒప్పుకొన్నారు ఈమాటలు చెప్పవలె?

ఎందుకంటె

ఈరెండును ఒకటేయైనట్లైన మొదట లిపివిషయమున సంధికుదిరించుకోవలెను. ఇది వారికిదే మంచిది ఇది నాదేనని పట్టుకొనుచున్నారు. ఆంధ్ర కర్ణాటక లిపులు లెక్కించి చూచినను సంధికుదురవచ్చునుకొని ఒకటి పడమటనుండి తూర్పునకు, ఇంకొకటి తూర్పు నుండి పడమటకు నడుచుచున్నవి. స్వరూపమునందైతే కించిత్తుకూడ పోలికలేదు. ఈ యుక్తయుక్తీచిన్న సంస్కారం చెప్పవలెనా కదా ఆంధ్ర, కన్నడ, తమిళ, బంగాళీ వారు తమ భాషను ప్రక్కకుబెట్టి హిందీని నేర్చుకొనవలసిన దౌర్భాగ్యము పూనవలెను కదా!

నిజసంగతి ఇట్లుండగా భాషావిషయమే యిట్లున్నదన్నగా ఉన్ననే హైదరాబాదులో హిందీసమ్మేళన యోధ్యాలు చేయగా ఉర్దూ పత్రికలు కొన్ని చాల ఆక్షేపించినవి. ఉర్దూ హిందీ యొకటే యని వాదించువాదము కేవలము ఉర్దూ హిందీ రెండును తెలియనివారికి ముస్లిములుగాజేయు బూటకపు వాదమని ఇక గణింప వచ్చును. హిందీ ప్రచారక సభవారు దక్షిణమున "హిందుస్తానీ" ఋజువు చెప్పుచు పెట్టుచు హైదరాబాదులో గూడ కాలుపెట్టినారు. తమ ప్రణాళికను ప్రకటించినారు. అది చూచేవరకు స్థానిక ఉర్దూపత్రికలకు దక్కన్‌కు కోపమువచ్చినది.

"ఉర్దూను నాశనముచేసి సజీవముగాదానికి గోరీకట్టుటకు ఏలాటి ప్రయత్నములు జరుగుచున్నవి" "ఈహిందీవారు హిందూమతపోషక విరుద్ధము." ఇత్యాదిగా నభిప్రాయమిచ్చి నొకపెద్ద సంపాదకీయము ౧౦ మెహర్ ౧౩౪౪ నాడు [౧౨-౭-౩౫] ప్రకటించినది.

ఇంతటితో వ్యవహారము నిలువలేదు. స్థానిక వైదికొడక్కు ఉర్దూపత్రికమును పై "రహ్నుమాయె దక్కన్" పత్రికను వాగ్వివాదములు జరిగినవి. అందులోని కొన్ని వాక్యములు దిలికింపుడు.

"ఆంధ్ర కన్నడ మహారాష్ట్రభాషల మాతృభాషావారికి ఉర్దూకన్న హిందీయే సులభమైనది.

—వైదికొడక్కు

"శబ్దములను సరిగా ఉచ్చరించుటలో ఉర్దూ అక్షరముల కుండిన అశక్తత ప్రపంచములో నే యితరభాషకును లేదు"

—రహ్నుమా, ౩ మెహర్ ౧౩౪౪

"ఈదేశజనులు భాషాసమస్యను బాగుగా చర్చించి అందరును నిర్ణయించినదేమన దేశములో వ్యావహారిక భాష యేదికావలెనన్న అది హిందీయే"

—వైదికొడక్కు.

ఇట్లే విరుద్ధాభిప్రాయములను ఉభయపక్షాలవారును వెల్లడించుచుండగా ఈరెండునునొకటేయని ఆంధ్రులభిప్రాయ మిచ్చుట కష్టముకాదు. ఏది హిందీవారలు ఆంధ్రాదులతో చెప్పు వాక్యములను పైవాదములను విన్న, తర్వాత సంపూర్ణముగా విశ్వసింపజాలము. మరియు హిందీపత్రికలుకొన్ని ఉర్దూను ఆక్షేపించుచున్నవి—"మాధురి" యను హిందీపత్రికలో చైత్రమాసపు సంచికలోనిట్లు వ్రాసియున్నారు, "ఇప్పుడు హైదరాబాదు అలీగడు విశ్వ విద్యాలయములలో ఉర్దూప్రచారము చేయుచున్నారు. బంగాలీ సంస్కృతము నేర్చుచుండిన ముసల్మానులిప్పుడు ఉర్దూకు ప్రాధాన్య మిచ్చుచున్నారు. ఇట్లే మద్రాసీ ముసల్మానులు ఉర్దూ నేర్పుకొనుటలో తమపిల్లలకు నేర్పుటలోనులగ్నులైనారు. ఇంతలో ముసల్మానులు తమ భాషకై ఏకమగుదురు. ఒక్కప్రాంతపు ముసల్మాను లింకొక ప్రాంతమువారితో ఉర్దూవ్యవహారము చేయుదురు. అప్పుడు హిందీ బంగాలీ మరాఠీవారు ఓటమి నొప్పుకొనవలసివచ్చును. ఉర్దూప్రాధాన్య మయ్యెనా అరబీ ఫార్సీ అవసరమగును. ....ఇంకొక విశేషమేమన ఉర్దూ పలుకు ముసల్మానులు హిందూస్తానీ నొప్పుకొనరు.... ....హిందీకిని ఉర్దూకును ఘోరసంఘర్షము కనబడుచున్నది. .... ఇంతలో ముసల్మానులందరు భారతరాష్ట్రభాషకై ఉర్దూకొరకాందోళన చేయుదురు. అప్పుడే ఏడుకోట్లజనుల గగనభేదము ధ్వనుల నంచజాలము........ హిందుపులం

దరుపేక్షమై. వశీరామన్న అపత్తునుండి విముక్తికలుగును మహారాష్ట్రులకు బంగాలీలకు హిందీపై ప్రీతిలేదు. కాని మద్రాసీ సజ్జనులు హిందీ స్వీకారము చేయుచున్నారనుట హర్షము కలిగించుచున్నది. ఇట్టి ఆశ మరాటీ బంగాలీలను గురించి కల విపరా ప్రాయమే!" ఈ ప్రకారముగా నింకను ననేక విషయములను "ప్రాంతీయ భాష లేక రాష్ట్రభాష" అను వ్యాసములో ఉదయశంకరభట్టు అనువారు ప్రకటించికొనినారు. కనుక ౯ కోట్ల సంఖ్య మాట పునర్విమర్శనా యోగ్యమైనదగుచున్నది.

ఇక

౬ నెలలో నేర్చుకొనవచ్చుననువాదమును చూతుము. ప్రపంచములో నింతవరకు ౬ నెలల భాషపుట్టలేదు. ఎస్పిరాంటో అనునొక భాష నుకనిపెట్టినారని ౨౦-౩౦ ఏండ్లనుండి వినుచున్నాము కాని దానినిగొప్ప యెవ్వరికిని పట్టలేదు. ౬ నెలలలో నేర్చుకొనవచ్చుననుట అభిమానముతో చెప్పుటలేక అజ్ఞానముతో చెప్పుటయే కాని కదితరము కాదు. నిజాం రాష్ట్రములో నొక బందోబస్తు కార్ఖానా ఒకతూరి తెనుగు అంతయు అంకెలలో నున్నది. మూన్నాళ్లకే సగము వచ్చినది. ఇంక మూన్నాళ్లకు (మొత్తము ౬ నెలలు కాదు ౬ దినాలే!) మిగత సగము నేర్చుకుంటా అన్నాడనే కథ జ్ఞాపకము వచ్చుచున్నది.

ఏమనగా

భూమి కొలత (Settlement) కుగాను ఒక కార్ఖానా కొందరితో కూడ నొక తెలంగాణా గ్రామంలో ధేరా వేసినాడు. పటేలును పిలిచి రేపు పొలాల కొలత కాగలదని ఊరిలో చాటించమన్నాడు. పటేలు తలారితో "చాటుకరా" అన్నాడు. సాట్ కర్రా అంటే ఏమి అన్నాడు కార్ఖానా. పండోరా అని అర్థమన్నాడు పటేలు.

కర్ఖానా "పదే నాకవంటపుకట్టెలు కావాలె.

పటేలు: తలారితో" కట్టెలు తెస్కరా

కార్ఖానా: తీన్ కర్రా అంటే.

పటేలు: "లానా" అని అర్థము.

మర్నాడు మళ్లీ కట్టెలు కావలని వచ్చినది. పటేలు తలారితో "పట్టెచ్చరా" అన్నాడు.

కర్ఖానా: "పచ్చీస్ కర్రా" అంటే.

పటేలు: "లానా" అనె.

కర్ఖానా: హయ్. నిన్న ముప్పై అంటివి యీవేళ యిరువై అయిదు అంటవు. ఒక నాటికే అయిదు తగ్గించినావు. తెలంగీ జల్దీ నేర్చుకో వచ్చును. సాట్ కర్రా, తీన్ కర్రా, పచ్చీస్ కర్రా, అన్ని అంకెలలోనే ఉంది. ఖబర్దార్. నాకీ ధోకాచేస్తే నీకీ బర్తర్ఫ్ చేయిస్తా" అన్నాడట.

ఈకథలాగే ఉన్నది, ౬ నెలలలో నేర్చుకునే కథ.

హితవు

ఆంధ్రసోదరులకొక హితవు చేయుదును. మీవాఙ్మయమును మీరు వృద్ధిచేసినారా? అట్లుచేసికొనక ముందే హిందీ నుద్ధరింతుమని గంతులెందుకు వేయుదురు. హిందీవాఙ్మయము మనదానికన్న హీనమైనది. వారు మనకు నేర్పించునదేమియు లేదు. ఈపరిషత్తుద్వారా వారు మనయందరి వాఙ్మయములలోని ముత్తము విషయములను తమదానిలోనికి తీసికొని తర్వాత మనలను హేళనము చేయుటకే యీ యొత్తంతయు.

మనలో టాగోరేడీ! బంకించంద్రుడెక్కడ? భండార్కరున్నాడా? బోసున్నాడా? ప్రఫుల్లచంద్రుడు కలడా? సరోజని ఉన్నదా? ఉదయ భాష్యమయ్యంగారున్నాడా? గంగూలీ అవనీంద్రనాథుడు, రానడే, తిలకు, ఆజాద్, పాలీ, వీరున్నారా? ఎవరున్నారని సంతోషపడవలెను, మనలో నిట్టివారి నుత్పత్తి చేయు శక్తి లేదా? నాచనసోమన, తిక్కన; శ్రీనాథ పోతన పెద్దన పాలకురికి వంటి మహామహులను వేమన, తిమ్మారిలక్ష్మ, మల్లినాథ సాయణాచార్యులవంటి ప్రచండులను కన్నతల్లి యిప్పుడు గొడ్డుపోయినదా? లేదు. మనదే లోపము. మనలో చంచలతే యెక్కువ. శ్రమ తక్కువ. ముష్టిలు గీరీ పెట్టుకొని పడికియున్నగలము.

ఆత్మశ్లాఘన యెక్కువ. పరిశోధన తక్కువ. జాత్యభిమానము తక్కువ. కుప్పవిమర్శనముల వ్యామోహమెక్కువ. దినమొక గ్రంథమాల, దినమొక సమితి, గంటకొక పత్రిక. ఊరూర పత్రికాస్థాపనములో పుట్టినట్లు చచ్చుట ౧౦౦ రూపాయిలు చేతులోపడెనా, నాల్గు వ్యాసములు చేకూరెనా మాసపత్రిక సిద్ధము. రెండుమూడు నెలల తర్వాత దీవాలా. ప్రతివాడును కవియే. లేకున్న వ్యాసకర్త. ప్రతివాడును ఉపన్యాసకుడే! ప్రతివాడును చిత్రకారుడే! ప్రతివాడును నటకుడే! నాకు ఫలానిది రాదన్న ఆంధ్రుడే నామర్దా.

మహారాష్ట్రబంగాలీవారిని చూదుదు. ఒక్కొక్కడొక్క విద్యను యావజ్జీవము సాధించును. మనవారు నాల్గు శాసనముల జతచేసికొని నాల్గు ఎపిగ్రాఫికాలు తిరుగవేసి నేనూ పరిశోధకుడనే. నేనే దీనిని మొదలు కనిపెట్టినా అని డప్పులు కొట్టుకుంటారు. విజ్ఞానచంద్రికామండలి స్థాపించిరి. దాని ప్రోత్సాహకులు స్వర్గారోహణముగా దబదబా వెళ్లలో దూకిరి. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమును జూచి మహారాష్ట్రులకు ఆవేశము కలిగి వెంటనే ౨౦, ౩౦ సంపుటముల సంపూర్ణ సర్వస్వమును ముగించి ముద్రించి ఖర్చుపెట్టిరి. మనమో అపుణ్యాత్ముడు కొమర్రాజుగారు ముద్రించిపోయిన మూడు వాల్యూములలో రెంటినే యీ ౨౦ ఏండ్లలో ముప్పతిప్పలుపడి పునర్ముద్రణ చేసినాము. అంటే మన గడియారము ఉల్టా నడుచుచున్నది. శారదానికేతనమును చూదుదు మరి పూనా సేవాసదనము చూదుదు. రెండవది దినదినాభివృద్ధి కలిగినది. మొదటిది? కారణము! ప్రోత్సాహకులు దాని స్మరణ మాని సత్యాగ్రహములో బడినారు. ఆంధ్ర జాతీయ కళాశాలను చూదుదు. ఆగ్రా దయాళు బాగ్ చూతుము. రెండవది యావద్భారతమందు ప్రచండసంస్థ యగుచున్నది. మొదటిది అపుణ్యాత్ముడు కొప్పల్లి హనుమంతరావుగారు సంపాదించిపోయిన భూముల అమ్ముకొని బ్రతుకుచున్నది? కారణము? దాని సంబంధీకులు దానిని సేవవదలి దానిని రాజకీయములో దింపినారు. ఇప్పుడది రెంటికిచెడ్డిన రేవడ అయినది.

ఇవన్నీ ఇట్లుండగా మనలో మనస్సైక్యమత్యము లేదు. మాదర్ణయువ్యా చూడండి. బంగాళీ పేరుచెప్పితే మునలి ఛటర్జి లేచి కూర్చుంటాడు. మనపత్రికలు చూడండి. కొన్నిప్రాంతాల ఆంధ్రులలోని గొప్పతనము మనపత్రికాధిపతులొప్పుకొనకే ఒప్పుకొనరు. రాయలసీమవారు భావరాజుగారి వాదరీత్యా మొరటువారు. నిజాం రాష్ట్రమువారు వలసపోయిరి. బర్మావారు కొరంగీలు. మద్రాసు మనదికాదు. దానికి దక్షిణమునమన్న ఆంధ్రులు అరవలలో లెక్క. మధ్య పరగణాలలో ఆంధ్రులు ఉన్నట్లు మనకు జ్ఞాపకమే లేదు, ఇకమిగిలినవారెవరు! దీని భావమేమి తిరుమలేశ?

పరిస్థితులిట్లుండగా మనము హిందీపరిషత్తులో చేరవలెనా లేక నిఖిలాంధ్ర పరిషత్తు స్థాపించవలెనా? మనమితరులను ప్రేమించవలెనా లేక మన పక్షపాతము స్వలాభిమానము, ఆత్మశ్లాఘన, పరస్పర నిరసన భావము వదలుకొని ఆంధ్రాభ్యుదయమునకు తోడ్పడవలెనా పిలిచినవారివెంబడి వెనకముందు చూడకుండ పరుగెత్తవలెనా లేక నెమ్మదిగా కూర్చొని ప్రతివాడును తనయావజ్జీవ మొక్క విషయమునే అవలంబించి పాటుపడి శ్రమించియితరులకుమార్గదర్శకుడు గాకొనవలెనా? ఉట్టికెక్క లేనమ్మ స్వర్గానికెక్కునా అన్నట్లుఇంటగెలిచి రచ్చకెక్కితే బాగుండును. ఇవన్నియు బాగుగా నాలోచించి స్థిర మనస్సుతో కార్యరంగములోనికి దిగకున్న కొంతకాలమునకు ఆంధ్రులు లెక్క జమా లేనివారగుదురు. సందేహము లేదు.

నేను హిందీ ఉర్దూ ద్వేషిని కాను. కాని ఆంధ్రాభిమానిని మాతృభాషతో కూడ అన్యభాష నొకటి ప్రతి విద్యావంతుడును నేర్చిన చాలలాభదాయకమే, హిందీవారు మనభాషల నేర్చుకొన దలతురా? ఏల నేర్చుకొనగూడదు వారిభాషలో మనభాషలోలేని అమూల్యరత్నము లేమేమికలవు. లేకున్న మనకెందుకీ వృథా శ్రమ. ఈపరిశ్రమను జర్మను భాషకై చేసిన యెక్కువలాభ మందునేమో.

అయితే స్వరాజ్యము వచ్చినప్పుడు మనకొక (లింగ్వా ఫ్రాంకా) వ్యావహారిక భాష వలదా అందురేమో! హిందీ ౬ నెలల భాషయేకదా! స్వరాజ్యమువచ్చిన ౬ నెలలలోపల మనము నేర్చుకొనలేమా! ఇప్పుడే యెందుకీత గందరగోళము

—

మంత్రాల పుస్తకము మీరు వ్రాస్తారా?

ఆదిపూడి సోమనాథరావుగారికి పెండ్లింట్ల బహిరంగ లేఖ

అయ్యా!

తాము పెండ్లిండ్లు శాస్త్రోక్తముగా చేయించుచున్నారని వినినాడను. దేశములో వైదీకం బ్రాహ్మలు సంభావనకొర్దీ మనిషికొర్దీ మంత్రాలు పొడిగించడం సంకోచించడం చేయుచున్నారు. మరీమూర్ఖులయిండ్లలో పెండ్లికాలంలో శ్రాద్ధం మంత్రాలుకూడ చదివితే యెవరర్థం చేసుకుంటారు! రెడ్డివెలమలవంటి శూర శిఖామణుల యిండ్లలో, ఈకులం రాజులయిండ్లలో దొరా దేశముఖుల యిండ్లలో పెండ్లిండ్లు చేసినను వైదికంగా చేయరు. హోమం లేదు, మంత్రం లేదు, సప్తపది లేదు, మరి చదివేమంత్రాలకు కూడా అర్థం చెప్పరు. మొదలువారికి తెలిస్తేకద మాకుచెప్పేది!

ఇట్లాంటి పరిస్థితులలో తెలివికలవారంతా వైదికాచారాభిమానం కలవారంతా రిమరిమంత్రముల సలక్షణముగా శాస్త్రీయముగా సార్థముగా వివాహము చేయింతురని కోరుచున్నాను.

అయితే యిప్పుడు మీతో మనవిచేసుకొనదలచిన విషయమేమనగా తాము తేటతెనుగులో వివాహప్రకరణము అందరికీ ఉపయోగించునట్లుగా వ్రాయగలరు. విశదముగా వివాహమెట్లు చేయగలయును, మొదలేమి తర్వాతయేమి, ఆటుతర్వాత యేమి చేయవలెను,–అనవి వ్రాయవలెను. వేదోక్తముగా బ్రాహ్మక్షత్రియ వైశ్యుల—అనగా ద్విజుల యిండ్లలో యేయేమంత్రములు అవసరమో అవన్నివ్రాసి వాటి అర్థము తెనుగులో వ్రాయవలెను.

మరియు శూద్రులనబడువారి యిండ్లలో వేదోక్తముగా వివాహము చేయవలసినప్పుడు వారికి కొంచెగా యజ్ఞోపవీతము చేయవలసియుండును. పిల్లవానికి ప్రాయశ్చిత్తమంత్రము తర్వాత యజ్ఞోపవీతధారణ మంత్రములు, స్పష్టముగా వ్రాయవలెను. ఈప్రకారము వ్రాసి ప్రకటింపజేయగలరు. మీ గ్రంథమును నేను గోలకొండ ప్రెస్సులో ప్రకటించుటకై యియ్యగలను. కావలసినన్ని ప్రతులు తీసికొనుటకు ఏర్పాటు చేయుచున్నాను. తమరు అనుమతించురని ప్రార్థించుచున్నాను.

ఇట్లు

ఆంధ్రాభిమాని వంగరి శే.

ఇన్ఫర్మేషన్ బీరో డైరక్టరుగారికి

అయ్యా!

తమశాఖస్థాపింపబడి సుమారు మూడుసంవత్సరముల కాలముగడచిపోయినది. ప్రభుత్వవార్తలన్నియు తమశాఖద్వారానే వచ్చుచున్నవి. ఇంతేకాక సంశయాస్పదములగు వార్తల సవరణలును, నిజానిజములను తెలుపుప్రకటనలను పత్రికలకు ఈశాఖవారంపుచున్నారు. తమశాఖయొక్క కార్యకుశలతకు నిజాం రాష్ట్రీయులు, ముఖ్యంగా నిజాంరాష్ట్ర వార్తా పత్రికాధిపతులు కృతజ్ఞులై యుండవలసి యున్నది. నిజాం రాష్ట్రమునందు నాలుగు భాషలందు పత్రికలు ప్రకటింపబడుచున్నవి. ప్రజా మాతృభాషలగు తెనుగు, మహారాష్ట్రములందొక్కొక్క పత్రికమాత్రమే గలదు. ప్రస్తుతము ఇన్ఫర్మేషన్ బీరో వారిచే రెండు భాషలందు అనగా ఇంగ్లీషు, ఉర్దూనందు మాత్రమే ప్రకటనలు వెలువడుచున్నవి. తెలుగు, మహారాష్ట్రపత్రికలకు ఉర్దూ, లేక ఇంగ్లీషునందో ప్రకటింపబడు ప్రకటనప్రతులు పంపబడుచున్నవి.

నిజాంరాష్ట్రమునందు సుమారు 70 లక్షల ఆంధ్రులును, 35 లక్షల మహారాష్ట్రులును నివసించుచున్నారు. ఇట్టి గొప్పసంఖ్యగల ప్రజలయొక్క భాషలందు ప్రభుత్వప్రకటనలు వెలువడుట నిజముగా అవసరమైనదే. తెనుగు మహారాష్ట్ర భాషలకు ప్రత్యేకింపబడిన ఇద్దరు రీడర్లు ఇన్ఫర్మేషన్ బీరోయందుగలరు. ఒక్కొక్కప్పుడు ప్రభుత్వప్రకటనల భాషాంతరీకరణసమయమందు బాపము తారుమారుగా వచ్చును. అట్లుగాకుండుటకై ప్రభుత్వమువారే స్వయముగా భాషాంతరీకరణము గావించిపంపెడిచో యుచితమును, న్యాయమును నైయుండును. కావున ఇన్ఫర్మేషన్ బీరో డైరక్టరు గారియీవిషయమున శ్రద్ధబూనెదరని నమ్ముచున్నాను

—ఒకపత్రికాధిలేఖరి.

సపట్ లోషన్

గ్రామ సమాచారములు

సిద్ధమలేశ్వరాంధ్ర భాషా నిలయ వార్షికోత్సవము

రేమిడిచర్ల, యువసం॥ శ్రా॥ శు ౮ —

పైగ్రంథాలయ కార్యదర్శియగు మిరియాల చినరామయ్య గుప్తగారు క్రిందివిధముగ తెల్పుచున్నారు:—

ఈగ్రంథాలయము శ్రీమత్ప్రభవాదిచనామసంవత్సర భాద్రపదశుద్ధ చతుర్థి దినసమున కీ॥శే॥ రేపంట్ల సత్యనారాయణశాస్త్రి, శ్రీమాన్ కుమ్మరగుంట్ల వేంకటాచార్యులుగార్లు మరియితర పురప్రముఖుల కృషివలన స్థాపింపబడి, క్రమక్రమమున నేటికి 22 సంవత్సరముల కాలము గడచినది. దానివార్షికోత్సవము నేడద్యోతను శ్రీ చలపతిరావుగా రధ్యక్షులుగా నెన్నుకొనబడిరి.

గ్రంథాలయ కార్యదర్శిచే వార్షికనివేదికలో గ్రంథాలయ గృహముయొక్క మరమ్మతులకు ఖర్చు 55రూపాయలు అయినదనియు, నిలవసము చాలకపోవుటచే 7రూపాయలు అప్పుచేయబడెననియు, నేటివరకు గ్రంథాలయమునకు1344 ఫసలీకి రావలసిన అద్దె 49 రూపాయలున్నవనియు, గ్రంథాలయములోని పొత్తములసంఖ్య 1349 అనియు మొదలగు వివరములు చదివి వినిపించబడెను. కాలమాన పరిస్థితులబట్టి నేటి గ్రంథాలయ హీనస్థితి కాత్మ కుందుచున్నదనియు, భాషాభిమానులెల్లరకు నిట్టిదాని చేయూతనొసగుట పరమధర్మమనియు జెప్పిరి.

తదుపరి శ్రీరేమిడిచర్ల వేంకట కృష్ణారావు, గ్రంథాలయాధ్యక్షులుగారు, తమ జంటకవియు, గ్రంథాలయసహాయ కార్యదర్శియునగు కీ॥ శే॥ వడగం రాజేశ్వరరావుగారి అస్తమకాంక్షకై తమ "మిత్రస్మృతి" నుండి పద్యములు చదివిరి.

పిదప గ్రంథాలయసభ్యులచేత బహుజనాంగీకారములతో అంగీకరింపబడిన తీర్మానములలో ఈక్రిందివి ముఖ్యమైనవి.

1. మహోన్నతశోభించిన శ్రీ నిజాంప్రభువుగారికిని, వారి కుటుంబమునకును నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి కలుగజేయుటకు గ్రామపంచాయతీ పక్షమున నీగ్రంథాలయ సభవారు భగవంతుని ప్రార్థించుచున్నారు.

2. శ్రీనిజాం ప్రభువుల వారి రజతోత్సవమునకు గ్రంథాలయపక్షమున జరుపబడును, గ్రామప్రజలెల్లరు వందన బాల్గొనుటకును నీసభయందు నేకగ్రీవముగా తీర్మానించుచున్నారు.

3. శ్రీయుత్. మల్లయ్య, తహశీల్ దారుసా॥, తా॥ వకీలగారి యాజమాన్యమున నీగ్రామములో వసూలగుచున్న రజతోత్సవ చందాలో నొక కొంతభాగము మాత్రమే యీ గ్రామములో ఖర్చుపడు శ్రీనిజాం ప్రభువుగారి రజతోత్సవమునందు వినియోగించుటకు శ్రీ తహశీల్ దారుగారిని యీ వార్షికోత్సవసభ్యులు కోరుచున్నారు

4. వరంగల్ జిల్లాలోనున్న ప్రాముఖ్యగ్రంథాలయములలో నొకటగు యీ శ్రీసిద్ధమల్లేశ్వరాంధ్ర భాషానిలయమునకు మహాప్రముఖులిదివరలో యిచ్చిన కొన్ని సదభిప్రాయ పత్రముల నెల 1కి 5 రూపాయల గ్రాంట్ (ఇందాదీ) ప్రభుత్వమువారుమంజూరి చేయించగలందులకు తాలూకా, జిల్లా అధికారులను మరియు విద్యాశాఖా మొహతమీంసాహెబ్ గారిని కోరుచు, విజ్ఞప్తుల నంపుకొనుటకుగాను యీగ్రంథాలయసభవారు బహుజనాంగీకారముతో తీర్మానించుచున్నారు.

తీర్మాన కార్యక్రమానంతరము సభాధ్యక్షులగు శ్రీ చలపతిరావుగారు విద్య, గ్రంథాలయము, పత్రికలు అనువిషయములగూర్చి కొంతలముగా నుపన్యసించిన పిదప సభికుల కృతజ్ఞతాభివందనములతో నేటి వార్షికోత్సవ సమావేశము ముగింపబడినది

దేవరకొండలో సర్కారీసభ

సిల్వర్ జూబిలీకై

ముస్సిఫ్‌గారి యాజమాన్యమున సభ జరిగినది. చందాలు వసూలుచేయుటకై అందరికీ ఉపన్యాసమియ్యబడినది వసూలైన చందా సొమ్ముల భాగము స్థానికరజతోత్సవమునకై వినియోగించుట, మిగిలినభాగము సిల్వర్ జూబిలీఫండుకై పంపబడినది. మిగతసగముకేంద్రకమిటీకి పంపజేయుటకై ఏర్పాటుఅయినది. అందే గ్రంథాలయసంగ్రహ కమిటీకి మొదలలేదన్నమాట—ఈసందర్భములో ముస్సిఫ్ గారు గొప్ప ఉపన్యాసమిచ్చినారు. ప్రభువుగారియెడ భక్తి ప్రకటించుటకిదే అదనుఅనియు ప్రజవాదునుతమశక్తికొలది చందా ఇయ్యవలెననియు చెప్పినారు.

జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలి ప్రచారము

సినిమా చూచుటకు
సుమారు ౩౦౦౦ మంది హాజరైరి

3–9–35 సాయంకాలము 5 గంటలనుండి 7 1/2 గంటల వరకు సూర్యాపేటలో జీవరక్షా మండలివారు ప్రతిబాజారునందును నగర సంకీర్తనము జేయుచు పాటలబాడిరి. 8 స్థానములలో పాటి వెంకటసుబ్బయ్య చౌదరి, గోవిందరావులు తామసపూజలవర్జించవలెనని బోధించిరి. దానితోపాటు రాత్రి 8–30 మొదలు 10 వరకు మ్యాజిక్ లాంతరు జూపించెదమని ప్రకటించిరి. ముసాఫిర్ ఖానా మైదానంలో మ్యాజిక్ లాంతరు జూపించిరి. వేంకటసుబ్బయ్య చౌదరి యీ గ్రామములో పశువులకు పెద్ద రోగములు వచ్చి చచ్చిపోవుచున్నవనియు, ఆ రోగనివారణకొరకై దున్నలను మేకలను ముత్యాలమ్మకు బలి నిచ్చుటకు నింటింటికి చందాలు వసూలు చేయుచున్న విషయము తెలిసి మేము వచ్చితిమనియును, అమ్మవారికి బలినిచ్చుటవలన రోగములు శాంతించుట కల్లయనియు, దయామయులైన సర్కారువారు యీ గ్రామములోనే పశువైద్యశాలయం నెలకొల్పిరనియు దానిలాభమును మీరుపొందకుండుట తెలివితక్కువయనియు యనిరి. మద్యపాన నిరసనమును, జీవహింసానివారణమునుగురించి చెప్పెను.

4–9–35 వాటి ఉదయం 6 గం. లనుండి 8–30 వరకు గొల్లలబజారునందును, ప్రత్యేకంగా హరిజన బస్తీలోనున్న నగరసంకీర్తనం జేసిరి. ముఖ్యముగా 8 స్థానములలో ఉపన్యసించిరి. హింసాత్మకములగు పూజల త్యజించుడనియే వీరి యుద్దేశము. నేటిరాత్రి గం॥ 8–30 మొదలు 9–30 వరకు దేశముఖు దోరవారి దొడ్డిసమీపమునగల హరిజనబస్తీ ముఖ్యమైన బజారులో సినిమా జూపించిరి. అమ్మవారికి తీపి వంటకములతోడను, ఫలములతోడను పూజించుడని గోవిందరావు చెప్పెను. చౌదరి మాట్లాడుచు హరిజనులతో పరిశుభ్రతగలిగియుండుడనియును, కల్లు, సారాయి దుకాణములకు ధనం ధారవోయక, ధనమును సమకూర్చుకొనుడనియు, అధనము అపకార్యములలోను, మరి యితరవిషయములలోనున్న మీకుపనికివచ్చునని యు జెప్పెను. అంతకరతాళధ్వనులతో సభముగిసెను.

సూర్యాపేట: 5—9—35:

మండలివారు నేటిసాయంత్రము 5 గంటలకు పలుకుబడిగల షావుకార్లను, పెద్దలను, వకీళ్లను ఆంధ్రవిజ్ఞాన ప్రకాశిని గ్రంథనిలయములోనికి బిలువనంపిరి. చిన్నలు పెద్దలు 100 మంది హాజరైరి. దేశముఖు కుందూరు లక్ష్మీకాంతరావుగారి యధ్యక్షతక్రింద సభజరిగెను. మండలిప్రచారకులగు వేంకటసుబ్బయ్య చౌదరి, గోవిందరావు, మాధవరావులు జీవహింసా నిషేధమును గురించి గట్టిప్రచారము జేయుటకు నిచ్చట పలుకుబడిగలవారలయొక్క సంఘమేర్పడుట యవసరమని విన్నవించిరి. మ. రా. శ్రీ కోదాటి వేంకటేశ్వరరావు బి. ఏ. గారు, అమృతరెడ్డిగారును దీనినామోదించుచు మాట్లాడిరి. అంతట జీవరక్షాప్రచారక సంఘము స్థాపింపబడెను. యీ క్రిందివారు సంఘమునకు యేకగ్రీవముగా యెన్నుకొనబడిరి.

అధ్యక్షులు: కుందూరు లక్ష్మీకాంతరావు, దేశముఖుగారు
ఉపాధ్యక్షులు: కోదాటి వేంకటేశ్వరరావు బి. ఏ. గారు
కార్యదర్శి: అమరవాది వేంకటనరస్య్యగారు
సహాయకార్యదర్శి: వెదిరె రాజారెడ్డిగారు
సభ్యులు 16గురు

సంఘోద్దేశ్యములు

1. పశుబలి నిషేధము, సాత్వికపూజా ప్రోత్సాహము.
2. మద్యపాన నిషేధము

యిట్టియుద్దేశములను గ్రామజనులలో వ్యాపింపజేయుటకు నీసభవారు తీర్మానించిరి. సభ జయప్రదముగా నాటిరాత్రి 7 గంటలకు ముగిసెను.

6–9–35 నరాత్రికి మండలివారునగరము జేరిరి.

దక్షిణ హైద్రాబాదు

జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలి
ప్రచారకులు, భజనికులిందుగలరు

ఖజానా ఆమ్రా, మరియు బెంకుల ముందర దరఖాస్తులు ఇచ్చేవారల గుంపులు


౧ ఆబానాడు సర్కారీ బుణము ప్రామిసరి నోట్లు ఇచ్చే మొదటి దినము. ప్రామిసరి నోట్లు తీసుకొనుటకు దరఖాస్తులు ఇచ్చుకొరకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మిస్టరు జి. రఘునాథమల్ బ్యాంకరుగారి బ్యాంకుల ముందర పెద్దగుంపు నిండి ఉండెను. ఖజానా ఆమ్రాముందర కూడ పెద్ద గుంపు ఉండెను. పది నిముషములలో ఒక కోటి రూపాయల జమ పూర్తి ఆయెను. దీనితదుపరి ప్రామిసరినోట్లుతీసికొనుట బందుచేయబడినది. హైదరాబాదులో ఉండబడిన బ్యాంకులలో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరియు జి. రఘునాథమల్ బ్యాంకరుగారి బ్యాంకులే మూడవభాగము ప్రామిసరినోట్లు తీసికొనిరి. మరియు వీటిని అమ్మకటలో ఈబ్యాంకులు చాల శ్రద్ధ పుచ్చుకొనినవి.

పెండ్లి యెందుకు ?

గత మంగళవారము నాడు రాత్రి బాలగోకులసవమండలివారు "పెండ్లియెందుకు" అను విషయమునుగూర్చి ఒక వాగ్వివాదసభను యేర్పాటు చేసిరి. ప్రొఫెసర్ వి. యం. జోషిగారు అధ్యక్షతవహించిరి. పలువురు స్త్రీలును, పురుషులును పెండ్లి అవసరమని కొందరును, అనవసరమని కొందరును వాదించిరి. అర్ధరాత్రియైనను వాదమే పూర్తిగానందున అవిషయమునుగూర్చి తీర్మానించబడలేదు

రైల్వే కార్యాలయములకు శెలవు

౨ ఆబానా నిజాం రైల్వేలో గొప్ప అధికారులగు మిస్టరు హెచ్. వి. విలియమ్సు గారి మరణమువలన రైల్వేకు సంబంధించిన కార్యాలయములకు శెలవు ఒసంగబడెను.



ప్రభువుగారి రజతోత్సవ సన్నాహములు

26 షెహరు మహ్బూబ్ వాడలో వరంగల్ అవ్వల్ తాలూకుదారుగారగు మౌల్వీ రహమతుల్లా షరీఫుగారి అధ్యక్షతక్రింద మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవపు యేర్పాటులజేయు విషయమాలోచించుటకొరకు సభజరిగినది. అధ్యక్షుని ఉపన్యాసము తరువాత, మిస్టరు రిక్షాహజదాదా గౌడు గారు సాహుకారుల పక్షమునుండి పదివేల రూపాయలచందా అయినదని ప్రకటించిరి. ఈద్రవ్యముతో ఏదైన ఒక నిర్మాణము చేయవలెనని అందరును కోరిరి. ఇంకేమైన ద్రవ్యము ఎక్కువ కావలసియొడల చందావేసి జమచేయగలమని హామీ వాయిదా చేసిరి

రాకపోకలు

నవాబ్ హూసర్ యార్ జంగు గారు నెలవులలో రెండు నెలలముందు హైద్రాబాదు వచ్చియుండిరి. మరలవారు ఇంగ్లండుకు వెళ్లుచున్నారు. వారివెంట వైద్యశాఖామంత్రిగారి పర్సనల్ అసిస్టెంటులగు మౌల్వీ సయ్యదు అబ్దుల్ ఖాదరుగారును బొంబాయివరకు వెళ్లిరి.

వైస్ ప్రిన్సిపాలు హెడ్మాస్టరుగా పంపబడుట

ఉస్మానియా ట్రెయినింగుకాలేజి వైస్ ప్రిన్సిపాలుఅగు మౌల్వీ మహమ్మదు ఉస్మాన్, బి. ఏ. (యడ్యుకేషన్ డిప్లొమా-లండన్) గారినిఉస్మానాబాదు హైస్కూలు హెడ్మాస్టరుగా పంపించిరి. మరియు ట్రెయినింగుకాలేజి వైస్‌ప్రిన్సిపాలు పదవికి మౌల్వీ సాలంజీ సయ్యదుగారు పంపబడిరి

జంబియాతో పొడువబడుట

2 ఆబాన్ నాడు ఒక అరబువాడు తనను ఇంకొక అరబువాడు జంబియాతో పొడిచినాడని పోలీసువారలవద్దకు వచ్చి చెప్పుకొనెను. అతనితలలో గాయములయి నెత్తురు స్రవించుచుండెను.

నిజాంరాష్ట్రాంధ్ర విశ్వబ్రాహ్మణ మహాసభ

పై సభ ది॥28-8-35 తేది సికిందరాబాదునందు జరుపబడునని వార్తా పత్రికలయందు ప్రకటింపబడియుండెను. పై తేదీనసభజరుపుటకు సికింద్రాబాదునందు హిందూ మహమ్మదీయకలహము చేపట్టగను మిక్కిలి కల్లోలముగా నుండుటచే ప్రస్తుతమునిలిపివేయుటయైనది. ఆసభను శ్రేష్ఠులుగాదయచేసిన పండితవంతపాల, నాగేశ్వర శాస్త్రిగారు మాత్ర మా తేదికివచ్చేసియుండిరి. మరల సభా నిర్ణయమును పత్రిక మూలముగా తెలియ, జేయ

కీర్తిశేషులైన రాజా వేంకటకృష్ణారావుగారు

శ్రీ రాజా వేంకటకృష్ణారావు గారికి విమాన ప్రమాదమువలన కలిగిన ఆకస్మిక మరణమును గూర్చియు, వారియకాలమృత్యువుచే వారి రాజకుటుంబవర్గంవారికికలిగినతీరరానిదుఃఖమును గూర్చియు, కొల్లాపురజనులందరును శ్రీ జటప్రోలు సంస్థాన శెక్రటరీగారగు మహమదాలి సాహెబుగారి అధ్యక్షతక్రింద నొకసభయందు (5-9-35)తారీఖున సమావేశమై, చింతించి, రాజకుటుంబమువారికి తగినధైర్యమును, రాజాగారి ఆత్మకు శాంతియు గలుగజేయుటకై భగవంతుని ప్రార్థించిరి. సానుభూతి రాజకుటుంబమువారికి పంపబడినది

రామసుబ్బారాయడు.

కీ॥ శే॥ నైజాంరైల్వే చీఫుట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు

నైజాంస్టేటు రైల్వే చీఫు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటగు ఎచ్ ఇ. విలియమ్సుగారి అకాలమరణవార్త వినుటకు చాల సంతాపము నొందుచున్నాను. అతనిచావు అతని కుటుంబికులకే గాక రైల్వేపనివారలకందరికియుగూడ గొప్పదెబ్బ. వారు రైల్వేపనివారల సంఘము యొక్క-అధికారులు పనివారల ఉద్యోగముల గురించి చెప్పుసంగతులను శ్రద్ధతోవినుచు, వీలైనకొట్లయందు సహాయము చేయుచుండెడివారు రైల్వేపనివారు ఒకఉత్తముడైన అధికారిని పోగొట్టుకొనిరి. ఇట్టివారిని మరల బడయుట అరుదు. అట్టి వుత్తమాధికారియొక్క జ్ఞాపకార్థము ఒకశిలావిగ్రహము ప్రతిష్ఠించవలయునని రైల్వేపనివారలకోరిక. రైల్వేపనివారలు ఈవిషయమున ముందంజవేసి వారివిశ్వాసమును ఉచితమైనరీతివెల్లడిచేసెదరని నమ్ముచున్నాను.

నైజాంరైల్వే
పనివాండ్ర సంఘము.

తుంగభద్రా ప్రాజక్టు ఖర్చులకు మంజూరి

సర్కారువారు ప్రాయుటవలన అర్థశాఖనుండి తుంగభద్రఖర్చులకొరకు ఈక్రిందవ్రాయబడిన విధముగ మంజూరి యిచ్చియున్నారు.

అన్వాకొరకు 19516 రూపాయలు; అలవన్సు మరియు పాదరుకొరకు 10350 రూపాయలు, నివాసములకై గృహములు రూ. 10000లు. మిషన్‌కు సంబంధించినవస్తువులు, మరియు ఫర్నిచరు, మరియు పెట్టుబడి ఖర్చులకొరకు రూ. 99000;పైన చెప్పబడిన వస్తువులు పోతిపెట్టుటకును అందుకు కావలసిన మోటుకొరకును ఖర్చు రూ. 11376 లు, యిదిగాక మరి రూ658 లు మంజూరి యిచ్చినారు.

సర్కారి ఋణము

ఇటీవల పూర్తియైన సర్కారి ఋణములో సెంట్రల్ బెంకు ఆఫ్ ఇండియా మరియు రఘునాథమల్ బెంకరుగారి బెంకులుకలిసి మూడవ భాగము ప్రామిసరినోట్లు తీసుకున్నారని ప్రచురింపబడి ఉండెను. వీరలు ఇంతనే తీసుకొనలేదు. ఇప్పుడు యిది ఇంతవ ఎక్కువగాదని తెలిసినది.

సెంట్రల్ బెంక్ ఆఫ్ఇండియానుండివచ్చిన నగదుచందాల లెక్కయే 67 లక్షల రూపాయలు అని తెలియుచున్నది.

గాయములు మానుట

హైద్రాబాదు ఖుఫ్యాపోలీసు ఇన్స్‌పెక్టరు అగు అహమదుషాఖాన్ గారు సికింద్రాబాదు మతసంబంధమైనకలహములో గాయపడి ఉస్మానియా అస్పత్రిలోఉండిరి. వారికి సంపూర్ణముగా ఆరోగ్యము కుదిరినది. వారయీవారములోజాలతదుపరి తమఉద్యోగములో చేరగలరు.

సికింద్రాబాదు అల్లరులలో గాయపడినవారలు సికింద్రాబాదుఅస్పత్రిలో చాలమంది ఆరోగ్యముబడసినారు. నల్గురు, అయిదుగురు మాత్రము రెండు,మూడు దినములలో బాగుకాగలరు.

గమనిక

గత గురువారము నాటి సంచికలో "ఫరూ దాగారికి నూతన పదవి" అను శీర్షిక క్రింద "అడిషనల్ రివిన్యూ సెక్రెటరీగారు ప్రభుత్వ మువారికి సూచించినారు" అని గలదు. అది పొరపాటు "ఫరూదాగారిని అడిషనల్ రివిన్యూ సెక్రెటరీగా నియోగించుటకు ప్రభుత్వ మువారు ఆలోచించుచున్నారని తెలియుచున్నది" అని ఉండవలెను.

గోలకొండ పత్రిక

యువ సం॥ భాద్రపద శు॥ ౧౫

గురువారము

అక్రమములగు వసూళ్లు

మన ఉన్నత న్యాయస్థానము యొక్క కార్యదర్శిగారు యీ క్రింది ప్రకటన గావించినారు:—

జనులకు తెలియపరచుట ఏమనగా, ఉన్నత న్యాయస్థానము (హైకోర్టు యొక్క) ఉద్యోగస్థులుగాని, నకలు నవీసుగాని, ఉమీదువారుగాని, ఏదైనా వ్యవహారములోగాని, కార్యవాయిలోగాని, అక్రమముగా ద్రవ్యము ఎవరినైనా అడిగినయెడల, అట్టిసంగతి వెంటనే నాకు తెలియచేయవలయును. అట్టి ప్రకారము అడిగినవారి విషయములో విచారణచేసి నేరస్థునికి తగినశాస్తి చేయుట జరుగగలదు. దీనివలన ఇట్టి అక్రమచర్యలు పూర్తిగా ఆగిపోగలవు. మొకద్దమాలవారును, వకీళ్ళును, వారి మొహరిరులును ఈ విషయములో ముఖ్యముగా నాకు సహాయము చేయగలరని నమ్ముచున్నాను.

ఇది మన రాష్ట్రములో చాలగొప్ప మార్పుకు నాందీ రూపకముగా నేర్పడి వట్టినదనవచ్చును. బ్రిటిషిండియాలో పై యధికారుల విచారణ హెచ్చుగా నుండుటచేత అక్రమ వసూళ్లద్వారా కచేరీ గుమాస్తాలకు ఆదాయము తక్కువగా నున్నది. కాని మనరాష్ట్రములో నేనే దార్ల ఆదాయము అపారముగా నున్నది. అక్బరు చక్రవర్తి కాలములో నుండిన "ముల్లాదోప్యాజా" అను విదూషకుడు మూర్ఖుడు అనుపదము నిర్వచన మీరీతిగా జేసియుండెను: "ఏ యధికారి లంచము తిను నుపాయము నెరుగడో వాడే మూర్ఖుడు." అని ఆయన లమూషాగా చెప్పియుండెను. అట్టి ముల్లాగారి మూర్ఖులు మన హైదరాబాదులో చాల కొలదిమందియే యున్నారనవచ్చును.

అసలు విషయమేమన మనరాష్ట్రములో అక్రమవసూళ్ళ బాధ చాలా అయిపోయినది. ఈ వసూళ్ళలో నూటికి ముప్పాతిక వంతు పై అధికారుల శ్రద్ధ వలన ౨౪ గంటలలో నిలచిపోగలదు మజారియా, మామూలా గుమాస్తా లెంతటివారు, వారుచేయు ఉపకార మెంతటిది? వారుకూడ దినమును ప్రతివాడు రెండురూపాయీలకు తక్కువ సంపాదించడు. మజారియాలు వచ్చినతర్వాత త్వరగా చెయుడు. అవసరమున్న వాడు ప్రాధేయపడిన వాని కాగితమును అన్నిటికన్న అడుగున పెట్టును. ఒకరూపాయ చేయిలోపెట్టిన అడుగుకాగితము పైకి వచ్చును. ఈ లోపమునకు పై అధికారిగాని ముంతజింగాని "సేగాలో"ని కెవ్వరును పోకూడదు. దినము ౨ గంటల లోపల వచ్చినకాగితములు మామూలా మజారియా ఆనాటి సాయంత్రములోగా కావలెను" అని హుకుమిచ్చి, దినము తనిఖీచేసిన అక్రమలాభములు నిలచిపోవును. మరియు పై హైకోర్టు హుకుము ప్రకారము పనిబడిన వ్యవహారస్థులు ముంతజింగారికి తమ షికాయతుల చెప్పుకొనుట కేర్పాట్లు చేయవలెను

ఈ సందర్భములో బాగాత్ జిల్లా కచ్చేరీలో నవాబ్ తురాబ్యారుజంగు బహద్దరుగారు గావించిన యేర్పాట్లు సర్వత్ర అనుకరణీయముగాను ఆదర్శప్రాయముగాను నున్నవి. అధికారియగు తన తో ఎవరయినసరియే, ప్రొద్దున ౧౦ నుండి ౧౦౺ గంటలవరకు నిరాటంకముగా గదిలోపోయి కలిసి షికాయతులు చెప్పుకొనవచ్చును. మరియు తమ మదద్గారు వద్దకి ఆఫీసు కాలములో ఎప్పుడైనను సరే సెలవు అవసరము లేకుండా లోపలికి పోయి కలిసి తాము చెప్పుకొనవలసిన వన్నియు చెప్పుకొనవచ్చును- మరియు వకీళ్ళుగాని, మాకిళ్ళు, వ్యవహారస్థులుగాని, ఎవరుగాని సేగాలోపలికి పోయి గుమాస్తాలతో మాట్లాడుటకు సెలవు లేదు- బయటనే "ఇస్తఫ్సారీ చిట్టీలు" అనగా, విచారణచిట్టీలు ఉంచినారు- ఆచిట్టీలపై విచారించువారిపేరు, విషయము, కాలము వ్రాసి మదద్గారు కియ్యవలెను. మదద్గారు దానిపై నైను వ్రాసి దస్కతుపెట్టి స్వయముగా తన నౌకరుతో సంబంధించిన సేగాకు పంపును. ఆసేగా వారు తాము జవాబిచ్చినట్లు వ్రాసి జవాబు వెంటనే యిత్తురు. ఇట్లు ౧౦-౧౫ నిమిషాలలో ఒక దమ్మిడీఖర్చు కాకుండ, సలాములు స్తోత్రములు ఖుషామదులు ఖర్చుకాకుండా, తొందరగా మనకు తెలిసికొనవలసిన విషయములు లభించును-

ఈపద్ధతియే ప్రతికచ్చేరీలోను అమలులోపెట్టిన ప్రభుత్వమువారి ప్రతిభ, న్యాయశీలత, ప్రజానురాగము ప్రజలలో సర్వత్ర వారము దినములలో మూలమూలలందు వ్యాపించిపోవును.

మా యభిప్రాయమున నగరమందును, జిల్లాలందును, మరియు తాలూకాలందును ప్రజల ద్రవ్యము అక్రమ వసూళ్ళక్రింద చాల ఖర్చగుచున్నది. తుదకు నకల్‌నవీసులకుగూడ ఆదాయమే. ఖినల్ చూచినప్పుడుకూడ హెచ్చుగా నోము కొనవలసి వచ్చును. కచ్చేరీకి పోయినవారందరు అక్రమవసూళ్లకట్నముక్రిందికిగాను కొన్ని రూపాయీలు హెచ్చుగా తీసికొని పోవలసినదే. రిజిస్ట్రేషను కచ్చేరీలోకూడ నిదే యవస్థ. జవానుతో పోరు. అదొక చిన్న సైన్యముగా వెంటబడును. ఏమూలచూచినను ఇదేకథ.

మా అభిప్రాయములో ఈవిషయములను విచారించి తగుసూచన చేయుటకు ఒక కమీషన్ యేర్పాటు చేయవలెను. వకీళ్లు, రైతులు, అధికారులు, తుదకు సేగేదారులు (మంచివారు) —వీరిపక్షమున కొందరిని యేర్పాటుచేసి విచారించవలయును.

ఇంకొక తీరున, పల్లెటూరివారును, ఎప్పుడు కచ్చేరీలలో విశేషముగా తిరుగని విద్యావంతులును, బీదవారును, ఏ కచ్చేరీకైనపోయిన వారి కెవ్వరితో నెక్కడ ఎప్పుడు కలవవలెనో, ఎట్లు వ్యవహారము జరుపుకొనవలెనో తెలియదు. కావున కచ్చేరీ యెదుటనే ఒక ప్రత్యేకాధికారిని ఏర్పాటుచేసి విచారణశాఖ (Enquiry office) నొకటి కల్పించవలెను. ఇచ్చట చేయవలసినవిచారణలు, షికాయతులు, మొదలగునవి నోటు చేయించవలెను. మరియు లంచము తీసుకొనువారినిగురించి చాలకఠినశిక్షలియ్యవలెను- అట్లు చేసినట్లైన ఈ దురంతము లన్నియు అణగిపోయి ప్రజలలో ప్రభుత్వముయెడ ప్రీతి, భక్తి, ఆదరము కలుగును.

ఇంకొక ముఖ్యాంశము మాత్రమిప్పుడు సూచింతుము. అనేకాధికారులు తాము ప్రజలను చూచినంతనే ఆకాశము నుండి అప్పుడే ఊడిపడిన వారివలె ఆచరించుచుందురు. బీదవారిని, గోచిబట్టవారిని, గొంగడివారిని కన్నెత్తి చూడరు; తమ వద్దికి రానీయరు; అసహ్యము తో చూతురు- ఈ జాడ్యమును ప్రభుత్వము వారు కుదురించవలెను-ప్రతి అధికారియు "అత్యంత విధేయుడైన నీ సేవకుడు (Your most obedient servant) అని ప్రతివానికిని వ్రాసికొనును- కాని ఈ వాక్యములు (Holy Roman Empire) పవిత్రమైన రోమన్ సామ్రాజ్యము వలెను, (Indian civil service) ఇండియన్ సివిల్ సర్వీసు వలెను ఉన్నవి. "నీ సేవకుడట." ఎవరికి? బీదవారికా? కాదు. "విధేయుడట." అందులో "అత్యంతమట." ఎవరికి? ఎవరికో?

కావున వ్రాసుకున్నట్లే ప్రతిఅధికారియు తానుఅధికారినని మరచిపోయి, నిజముగా ప్రజాసేవకుడను అనియు తాను ప్రజలద్రవ్యముచే తినుచున్నాననియు గ్రహించవలెను.

న్యాయస్థానములు

హత్యాపరాధము త్రోసివేయబడుట

ముద్దాయి విడుదల

(హైకోర్టులో)

మెదకు సెషన్ అదాలతులో బాలిగాడు అనువానిపై హత్యాపరాధము స్థిరపరచి జన్మఖైదీదండన విధించి ఉన్నత న్యాయస్థానమునకు పంపించిరి. ఉన్నత న్యాయస్థానములోని నవాబు మిర్జాయార్జంగు బహద్దరుగారును మౌల్వీ గాజియొద్దీన్ అహమదుగారును ఈమొకద్దమాను విచారించిరి. మొకద్దము సంగతులు ఈదిగువ వ్రాయబడినవి.

మెదకు ఇలాకాలో నర్సప్ప అనువాడు చేనులో మంచెపైన పడుకొనియున్నప్పుడు అతనిపై పదునుగల ఆయుధముతో దెబ్బలు పడినవి. ఆదెబ్బలకు అతడు చచ్చెను. ఒంకిన నేరము బాలిగానిపైన పెట్టబడెను. రాత్రిజరిగిన సంగతినిగురించి ఉదయము పోలీసుకిచ్చిన రిపోర్టులో ఎవ్వరిపేరునుకూడ వ్రాయలేదు. ఎన్నో దినములవరకుకూడ నేరస్థుడు దొరకలేదు. దొరికినతరువాతనతనిశరీరముపయిన ఒకధోవతి మరియు ఒకలుంగి ఉండెను. వీటిపైన మనుష్యుని యొక్క నెత్తుటిమరకలు ఉండెను. ఒకగొడ్డలి కూడ నేరస్థునివద్దనుండి తేలెను చాలాన్ చేయకముందు మేజిస్ట్రేటుగారి ముందర నేరస్థుని వాఙ్మూలము తీసుకొనబడెను. 23 ఫర్వర్ది 1344 ఫ. లో నేరస్థుని చాలాన్ చేసిరి. నేరస్థుడు రెండుసారులు నేరముచేసితినని ఒప్పుకొనెను. వాడు ఒప్పుకొనుటయే వానికి వ్యతిరేకమైనసాక్ష్యము ఇంతకు ఎక్కువ ఏమియులేదు. మిగత సాక్ష్యమందుకూడ ఏమిబలములేదు. ఒకసాక్షి చంపబడినదినమందు ఆనేరస్థుని ఒక పూజకిపోగా చూచినానని చెప్పెను. ఇతరేమరల ఇదేవాఙ్మూలములో నేరస్థుని 10 గంటల రాత్రివేళ చూచితినని చెప్పెను. నేరము జరుగుటకు కారణములు ఈక్రిందివిధముగ చెప్పబడినవి.

అయిదుసంవత్సరములకుముందు నేరస్థుని లగ్నము ఒకబాలికతో నిర్ణయింపబడెను. కాని చంపబడినవాడు దానిని రద్దుచేసెను. దీనితరువాత నేరస్థునిలగ్నము రెండవబాలికతో అయినది. నేరముజరుగుటకు ఒకదినముకు ముందు నేరస్థుడు చంపబడినవాని గ్రామమునకు వెళ్లిన చంపబడినవాడు నేరస్థుని రెండవసారి అగ్రామమునకు వచ్చిన పాతిపెట్టెదనని భయపెట్టెను. న్యాయమూర్తులు సాక్ష్యములో ఏమియు బలములేదనిరి మరియు విచారణలపైన బాలిగానిపై నేరముమోపుట చాల అన్యాయమనిరి. ఇంక ఏవిధమైన సాక్ష్యములేనందున నేరస్థుని విడుదలచేసి మొకద్దమాను కొట్టివేసిరి.

గుల్బర్గా తాలూకుదారు దౌరా

29 మెహరువాడు గుల్బర్గా తాలూకుదారుగారు హుమ్నాబాదకు దౌరావెళ్లిరి. జామ్మామస్జిదుదగ్గర ఉండినసర్కారీ ముసాఫిర్ ఖానాను మరియు ఖబరస్థానును, సర్కారీసడకును పరిశీలించిరి. హిందువులు మహమ్మదీయులు పీనుగులను అవీధిగుండ తీసుకపోవలదని కోరిరి. మహమ్మదీయులు సడకు సర్కారువారిదనియు, మరియు పీనుగులు అవీధినుండి పూర్వమునుండే తీసుకపోబడుచున్నవనియు చెప్పిరి. దీనికిసంబంధించిన కార్యవాయి హుమ్నాబాద తహశీలులో ఇదివరకే జరుగుచున్నది. సర్కారీ ముసాఫిర్ ఖానా సహాయకార్యనిర్వాహకమునిషను బాగుగలేదు. ఈ విషయమై ఆ ఆఫీసరు గారు చాలవరకు చెప్పి ఆదినమే హుమ్నాబాదనుండి వెళిపోయిరి.

ఇటలి అబిసీనియాను కోరుట యెందుకు!

జాతి సమితి తరువాయి

యొక్క అసంతృప్తి, ఇటలీకి అబిసీనియాలోని టప్పాలు, రైళ్లు, రోడ్లు వీటిపై అధికారమిచ్చుటకు తలచిరి. ఈమాత్రముతో యిటలీ అవసరము తీరదని యిటలీ ప్రతినిధి స్పష్టము చేసెను. ఇందువలన ప్యారిసు సూచనలు భగ్నములయ్యెను.

ఈడర్‌గారు తన ఉపన్యాసమును సాగించుచు బ్రిటనుకు యిటలీతో యే వైరము లేదనియు, అబిసీనియాలో బ్రిటనుకుగల ముఖ్య సంబంధములను యిటలీ ఒప్పుకొనియే యున్నదనియు, కొట్టి ప్రస్తుత వివాదములో బ్రిటను ప్రవేశించుట, పలుగురు అనుకొనినట్లు అబిసీనియాలో తనసొత్తును యిటలీ కాజేయునను భయముచేగాక, యుద్ధము సంభవించకుండ తప్పించవలచియేయనియు, యుద్ధము తప్పించుటకు జాతిసమితి నిబంధనల పనులు పరచుట ముఖ్యమనియు, ఇటలీ అబిసీనియాలు తోడ్పడునో జాతిసమితిద్వారా పైజెప్పిన వివాదము పరిష్కారమగుట కష్టము కాదనియు చెప్పిరి.

ఈడర్‌గారి తర్వాత ఫ్రెంచి ప్రతినిధి లవల్‌గారు ఉపన్యసించుచు జాతిసమితి కౌన్సిలులోని ప్రతిదేశప్రతినిధియు వివాదము శాంతముగా పరిష్కారమగుటకై యత్నించవలసినదని ప్రార్థించిరి.

తర్వాత ఇటలీ ప్రతినిధి మాట్లాడెను. ఆయన గత ఏబదియేండ్లనుంచి అబిసీనియావలన యిటలీకి కలుగుచుండిన కష్టనష్టములను గూర్చియు, తర్వాత ప్రస్తుత వివాదమును గూర్చియు అతిదీర్ఘమగు నొక చేటభారతము చదివెను. తుదకు యిటలీ యిక యెంతమాత్రము ఓర్పుకొనియుండజాలదనియు, తన కాలనీల సంరక్షణకై యెట్టిచర్యనైనను గైకొనుటకు యిటలీకి హక్కు ఉన్నదనియు చెప్పిరి.

ఆఖరున అబిసీనియా ప్రతినిధి ఉపన్యసించెను. అబిసీనియా ప్రొఫెసర్ జెజీ అను ఫ్రెంచిదేశీయుడగు వకీలును తనపక్షమున ప్రతినిధిగ బంపెను. ఆయన ఇటలీవాదమును ఖండించెను. అంతటితో ఆపూట సమావేశము ముగిసెను.

సెప్టంబరు ౫

ఈరోజు ఉదయమున్ను, మధ్యాహ్నమున్ను వివిధ దేశములనుండి ప్రతినిధులుగ వచ్చిన జాతిసమితి కౌన్సిలు సభ్యులు యిష్టాగోష్ఠిగా చర్చించుకొనిరి. ముఖ్యముగా యిటలీ అబిసీనియాపై చేసిన దోషారోపణలను గూర్చి అందరును చర్చించుకొనుచుండిరి.

సాయంకాలము మరల కౌన్సిలు యొక్క ఖాస్గీ సమావేశము జరిగెను. ఆ సమావేశములో ఇటలీ అబిసీనియాల వివాదమును మరల క్రొత్తగా విచారించి [illegible] యేర్పరచుటకై కౌన్సిలు సభ్యులలో కొందరిని ఒక కమిటీగా నియోజించు విషయము ఆలోచించబడెనట. ఆ కమిటిలో యెవరెవరు సభ్యులుగా నుండవలెననునదియు చర్చింపబడెను.

కౌన్సిలు అధికార రీత్యా సమావేశమైనప్పుడు అబిసీనియా తరఫున డాక్టర్ జెజీగారు ఉపన్యసించుచు యిటలీ ప్రతినిధి మొదటిరోజు ఉపన్యాసములో అబిసీనియాపై మోపిన నేరములను ఖండించిరి. ఆ సమయమున యిటలీ ప్రతినిధి స్థానమున బ్యారన్ అలాయిసీగారుగాక సైనార్ రోకుగారు కూర్చుండి యుండిరి. డాక్టర్ జెజీగారు తుదకు కౌన్సిల్ సభవారిని యిటలీ అబిసీనియాల వివాదమును "లీగు కవెనెంటు"లో ౧౫ వ ఆర్టికల్ ప్రకారము పరిష్కరించుటకు యేర్పాటు చేసి యిటలీకి యుద్ధమునకు పూనుకొనుటకు అవకాశము లేకుండ చేయవలసినదనియు, అబిసీనియా స్వాతంత్ర్యమును కాపాడవలెననియు కోరిరి. అబిసీనియా యుద్ధమునకు సిద్ధముగా [illegible] ఉపసంహరించెను ప్రొఫెసరు జెజీగారు. [illegible] మా అంతర్జాతీయ బాధ్యతలను అన్ని విధముల గౌరవించుటకు మాట యిచ్చుచున్నాము. మా దేశములో నవనాగరికతా పద్ధతులను [illegible] చేయుటకై మాపై అనురాగముగల యెవరి సహాయమునైనగాని అంగీకరించగలము." అని చెప్పిముగించిరి.

అబిసీనియా స్వాతంత్ర్యమును జాతిసమితి కౌన్సిలు కాపాడవలెను, అబిసీనియా జాతిసమితి కౌన్సిలులో సభ్యత గల్గియుండవలెనని జెజీగారు ఉపన్యసించునప్పుడు చాల ఉద్రేకము చూపిరట. అదే సమయమున యిటలీ ప్రతినిధియగు సైనార్ రోకోగారు చెప్పకుండా లేచి బైటికి వెళ్ళిపోయిరట. సమావేశము తర్వాత యెందుకు అతడు వెళ్ళిపోయెనో విచారించగా, సైనార్ రోకో ఇటలీ యిప్పట్లో జాతిసమితినుండి విడిపోవ దలచలేదనియు, కాని అబిసీనియా ఇటలీతో సమానముగా జాతిసమితి సభ్యరాలుగా నుండుట యిటలీకి గిట్టదనియు, ఆ అయిష్టము చేతనే తాను అబిసీనియా స్వాతంత్ర్యమును జాతి సమితి కాపాడవలెనను మాట వినలేక చెవులు మూసికొని లేచిపోతిననియు అయన చెప్పెను.

ప్రొఫెసర్ జెజీ ఉపన్యాసము ముగిసిన తర్వాత రష్యా ప్రతినిధియగు లిట్వినాఫ్‌గారు ఉపన్యసించుచు తన మనస్సులోనుండు భావములను నిర్భయముగా జెప్పెను. ఇటలీ అబిసీనియాలో గలవని చెప్పిన పరిస్థితులు నిజముగా నున్నట్లు తాను నమ్ముట లేదనియు, ఇటలీ అబిసీనియాను జాతిసమితినుండి వెడలగొట్టుటకు యత్నించుట అబిసీనియా విషయమై జాతిసమితి విచారణచేయకుండజేసి, యిటలీ తన యిష్టమువచ్చినట్లు యుద్ధము చేయు నుద్దేశించియేయనియు లిట్వినాఫ్‌గారు చెప్పిరి. ఎట్లైనను జాతిసమితివారు అబిసీనియాయొక్క స్వాతంత్ర్యమును కాపాడవలెననిరి. అబిసీనియాను నాగరికముగజేయుటకు సైనిక పద్ధతు లేమార్గము కాదు అనిరి. కౌన్సిల్‌వారు చేయవలసిన తీర్మానమును చేయక తప్పించుకొనుట యుక్తము కాదనిరి.

సెప్టంబరు ౬

జెజీగారి ఉపన్యాసమువలన బ్యారన్ అలాయిజీగారికి కలిగినమంట చల్లారక ఆయన జెజీగారి సంపూర్ణోపన్యాస ప్రతినకొరను. జెజీ నిరాకరించుచు తానిచ్చిన ఉపన్యాసమునకై యిటలీకి క్షమాపణ చెప్పుకొనుటకు నిరాకరించెను. కాని యిటలీ మనస్సులో ఫ్రెంచిదేశీయుడు అబిసీనియా ప్రతినిధిగవచ్చి తనకిట్టికోపము కల్గించుటయేమి, అబిసీనియాదేశీయుడే అట్లు మాట్లాడియుండినచో క్షమించవచ్చును అను అభిప్రాయమున్నట్లు అబిసీనియాకు తెలిసెను. అబిసీనియా ప్రభుత్వమువారు టెకిల్ హావారియాటును తమ ప్రధాన ప్రతినిధిగా నియోజించి జెజీగారిని వారికి సహాయముగా నియోజించిరి. దీనివలన యిటలీ ప్రతినిధికి తృప్తి కలిగినట్లు కనబడెనట. అయినను అతడు పైకిమాత్రము తానట్టి నియామకము కోరియుండలేదని గంభీరముగా ప్రకటించెను.

జాతిసమితి కౌన్సిలు రాజీకమిటీని నియోజించుటకై ఖాస్గీసమావేశములో ఆలోచించియుండెనుగదా! ఆకమిటీలో బ్రిటను, ఫ్రాన్సు, స్పెయిను, పోలెండు, టర్కీల ప్రతినిధులను నియోజించుటకై సూచనచేయబడెను. ఇటలీవారు బ్రిటను ఫ్రాన్సులు సభ్యులుగా నుండరాదనిరి. ఏలనన వారిద్దరును అబిసీనియాలో 1926లో ఒకసంధి యేర్పరచుకొనియున్నారు. ఆసంధివల్ల వారికి అబిసీనియాలో స్వలాభరక్షణ మగుచున్నది. కొట్టి నిష్పక్షపాతమైన న్యాయము నిచ్చుటకు వారలు తగినవారు కారని యిటలీ వాదించియుండెనట. బ్రిటను ఫ్రాన్సు లాము దూరముగానుండి వివాద పరిష్కారములో రాజీకమిటీకి సహాయము చేయగలమనిరట. కాని టర్కీ, పోలెండు, స్పెయినులు ఫ్రాన్సు బ్రిటనులు కమిటీలో నుండి పోయినచో తాము ముగురమే మిగులుటను అంగీకరించలేదు. తుదకు బ్రిటను ఫ్రాన్సు ఒత్తిడి చేయగా యిటలీకి సమ్మతము కాకున్నను, పైనుదహరించిన కమిటీ యేర్పడెను. ఈ కమిటీ ప్యారిసు సూచనల ననుసరించి రాజీకుదుర్చుటకు యత్నించవలసినదని యేర్పాటు చేయబడెను.

ఈకమిటీ యేర్పాటుచేయబడునప్పుడు యిటలీ ప్రతినిధియగు బ్యారన్ అలాయిసీగారు కౌన్సిలునుండి లేచిపోయిరి. అప్పుడు అబిసీనియావారు చేర్చుకొనబడిరి. మరల యిటలీ ప్రతినిధి వచ్చినతర్వాత అబిసీనియా సమస్య విచారణ పూర్తియై యితర విషయములు యెత్తుకొనబడెను. తర్వాత కౌన్సిలు సమావేశము వాయిదా వేయబడెను. అంతట ఉపసంఘమువారు అధికారరీత్యాగాక యిష్టాగోష్ఠిగా సమావేశమై కొంతవరకు విషయమును చర్చించిరి.

ఆకమిటీ మరల ౭వ తేది ఉదయము సమావేశమయ్యెను. ప్యారిసు సూచనలకు సంబంధించిన వివరములుగల పత్రములను ఈడర్‌గారు, లవల్‌గారు కమిటీలో పేష్ చేయదలచిరి. జాతి సమితి కౌన్సిలు సమావేశము జరుగుచున్న కమిటీలో సభ్యులు కమిటీపని ప్రధానమగుటచే కౌన్సిలు సమావేశమునకు పోలేదు.

కరోడ్గిరి పన్నుయందు మార్పు

ఒకఫర్మాను ప్రకారము, ఈక్రింద తెలుపబడిన వస్తువులమీద ఈక్రింద కనబరచినవిధముగా ఎగుమతి సుంకములందు మార్పు చేయబడినది;—

ప్రత్తి	పల్లా 1 కి రూ	3-4-0, నుంచి 4-4-0 వరకు
వేరుశనగకాయ	,,	0-12-0, నుంచి 1-0-0 వరకు
ఆముదపుగింజలు	,,	0-10-0, నుంచి 0-13-0 వరకు
నువ్వులు	,,	1-0-0 నుంచి 1-4-0 వరకు

మోటారు ప్రమాదములు

ఈనెల ౨వ తేది ఉదయము సుమారు ౧౧ గంటలకు హైకోర్టువకీలగు మొహియుద్దీనుగారి మోటారుకారు నాంపల్లిలోని రహీంఖాన్ అక్బర్‌హోటలువద్ద మరియొక మోటారుకారుతో డీకొనెను. మొహియుద్దీన్‌గారికి కొద్దిగా గాయములు తగిలెను.

మోటారు సైకిలుతో డీకొనుట

గత గురువారము నాడు పోలీసు ట్రైనింగు స్కూలు ఉపాధ్యాయుడగు గురుదయాళ్ అనువతడు సోమాజిగూడ నుంచి ఖైరతాబాదుకు సైకిలుపై పోవుచుండగా, మహాంకాళి అనువతడు తనమోటారును నడుపుచు క్రాసురోడ్డువద్ద నున్నట్టుండి తన మోటారును ఒకప్రక్కకు త్రిప్పి సైకిలుతో డీకొనునట్లు చేసెను. అందువలన సైకిలుమీది మనిషి క్రిందపడెను. సైకిలు చాలా చెడిపోయెను. గురుదయాళ్‌కు గాయములు తగిలెను. అతడు ఆసుపత్రికి తీసుకొనిపోబడెను. మోటారు డ్రైవరు పట్టుకొనబడెను.

ఎన్నాళ్లనుండియో నిరీక్షింపబడిన

ప్రభాత్ వారి నూతన చిత్రము

మహారావణ చరిత్రము

చంద్రసేన

వెస్టెండు టాకీసులో

గురువారము 12 సెప్టెంబర్ (౬ అబాన్ ౧౩౪౪) నుండి చూపబడును.

మోక్షదాయకమగు శ్రీమద్రామాయణము నందలి అతివిచిత్రమైన భాగము



నటీనటులు దీప్తతారలు

నళిని తర్ఖడ్

సురేశ్ బాబు

కేల్కార్

బువా సాహెబ్

రజనీ

కులకర్ణి

మానె పహిల్వాన్

కథాసంగ్రహము

రామలక్ష్మణులు వానరసేనతో లంక సరిహద్దులలో సముద్ర తీరమున విడిసియుండిన నప్పటినుండి ఈకథ ప్రారంభమగును. రామ రావణుల యుద్ధము జరుగుచుండెను. రావణుని జ్యేష్ఠపుత్రుడు ఇంద్రజిత్తు (మేఘనాథుడు) వధింపబడెను. వాని మృత్యువువలన దుర్భర దుఃఖముతో కృంగిపోయి గత్యంతరము తోచక రావణుడు మాయావిశారదులు మహాకాళి రాజులునగు అహి మరియు మహి అనువారల తలపై రామలక్ష్మణుల నెత్తినను పరలోకమున కంపు కార్యమును మోపెను.

వానర దళములో రాత్రివేళల హనుమంతుడు తన వాలముతో కోటను కట్టి రామలక్ష్మణుల కావలికాయుచుండెను. అహి, మరియు మహి వాలము క్రిందినుండి సురంగను త్రవ్వి ఇరువురు అన్నదమ్ములను ఎత్తుకొని మహికాళికి తీసికొనిపోయి అనగరదేవికి బలిదానమునివ్వ సమకట్టి చెరబట్టిరి.

మహి నాగలోకపు కన్యయగు చంద్రసేనను ఎత్తుకొనిపోయి వివాహమాడెను. ఆమె పతివ్రత. కాని మనుష్యులకు మదుపానము మొదలగు రాక్షస కృత్యములకు అసహ్యపడును. అంతియేకాక ఆమె రామభక్తురాలు. కావున ఈ వృత్తాంతము తెలిసికొని ఆమె మహి తో రాముడు పరమాత్ముడగుటచే ఆయనను చంపుటకు ప్రయత్నించిన తనకే నాశనము కలుగును గనుక బలిదానము వలదని విన్నవించెను! కాని తనయొక్క రక్తపు చుక్కలలో నుండి వేలకొలది స్వరూపములు పుట్టుదురను గర్వముచే వాడు తన నిశ్చయమును మానదయ్యెను. మహినాశమునకు ఇష్టపడని ఆమె రామలక్ష్మణులకు ధనస్సులనిచ్చి సహాయపడదలచెను! పట్టుబడెను. కష్టములపాలయ్యెను!

హనుమంతునకు రామలక్ష్మణులు దొంగిలింపబడినవిషయము తెలిసి అక్కడకు చేరుకొనెను. బలిదానము కొఱకు రామ లక్ష్మణులుదేవిదగ్గరకు తేబడిరి.

హనుమంతుడు పన్నిన యుక్తి, అహివధ, మహితోడి అద్భుతయుద్ధము, అమృతసంచన మాలమున వేలకొలది మహిరావణులు పుట్టుటచేత ప్రళయకాలము వరకు అంతమగునట్లు కానబడని యుద్ధము, అతి అంతమైనవిధము చంద్రసేనకు మహియొక్క మరణరహస్యము తెలిసినను తన పాతివ్రత్యమువలన తెలుప సంకోచించుటయు, రహస్యమును తెలుపుటకై హనుమంతుడు చేసిన వాగ్దానమును, యుద్ధము అంతమగుటయు, హనుమంతుడు చంద్రసేనకు చేసిన వాగ్దానము యొక్క పరిణామము మొదలయినవి తెరపై చూడుడు.

ఇందలి అద్భుత దృశ్యములు వర్ణనాతీతములు! చూచితీరవలయును!!

రాయల్ టాకీసులో

దివ్యమైన ఆరవవారము జరుగుచున్నది

భారత్ కీ బేటీ

శనివారము 14 సెప్టెంబరు 1935 నుండి

కార్వాన్ హుసన్

మిస్ జాహురా, నూర్జహాన్, మిస్టర్ అన్సారి, హాడీ, వజీర్

కృష్ణా టాకీసులో

జాన్ నిసార్

సర్దార్ అఖ్తర్, జేబున్నిసా, మిస్టర్ మారుతి, జానిబాబు

మొదలగు సుప్రసిద్ధ నటీనటులు తమ కౌశలమును

చూపిన చిత్రము

ఇటలీ ఆబిసీనియాను కోరుట యెందుకు!

దాచబడినగుండు జాతిసమితి కౌన్సిలులో పూర్తిగాపగులుట

ప్యారిసు సంభాషణల రహస్యము

ప్రపంచ మంతయు యెంతో ఆత్రముగా యెదురు చూచుచుండిన ౧౯౩౫ సెప్టెంబరు నాలుగవ తేది సమీపించినది. ఇటలీ అబిసీనియాల సంఘర్షణము గూర్చి ఆలోచనచేసి యుక్తమైన పరిష్కారము చేయుటలో జాతిసమితి కౌన్సిలు యెట్టి ధైర్యము చూపునోయని ప్రపంచమంతయు యేకాగ్రముగా యెదురు జూచుచుండెనో ఆరోజు అది. జాతిసమితి కౌన్సిలులో సభ్యులగు వివిధ ప్రభుత్వముల ప్రతినిధులు ఆ రోజునకు ముందే జెనీవా చేరుకొని చర్చనీయాంశముల గూర్చియు, కర్తవ్యమును గూర్చియు అధికార రీత్యాగాక యిష్టాగోష్టిగా ముచ్చటించుకొని ఒకరి అభిప్రాయములను ఒకరికి వెల్లడి చేసికొనిరి.

నాలుగవ తేదివాడు ఉదయము జాతిసమితి కౌన్సిలు సభ్యులందరును అధికార రీత్యాగాక ఖాస్గీగా సమావేశమై విషయములను చర్చించిరి. సాయంకాలము నాలుగు గంటలకు కౌన్సిలు అధికార రీతిగా సమావేశమయ్యెను. ఈ సమావేశము జాతి సమితి కౌన్సిలు పుట్టిన ది మొదలు ౮౮ వ సమావేశము. దీనికి అర్జెంటైనా దేశముయొక్క ప్రభుత్వము యొక్క ప్రతినిధియగు డా॥ రూయిజ్ గ్విన్నాజూగారు అధ్యక్షత వహించిరి. ఈ అర్జెంటైనా దేశము దక్షిణ అమెరికాలోని స్వతంత్ర ప్రజా ప్రభుత్వముగల గొప్ప రాష్ట్రము. వివిధ రాష్ట్ర ప్రభుత్వముల ప్రతినిధులును, పత్రికల విలేఖరులును యేమి జరుగునోయను కుతూహలముతో నిశ్శబ్దులై యుండిరి.

పారిసు సంభాషణాల వివరములు

అధ్యక్షుడు సభను ప్రారంభించుచు, ఇటలీ అబిసీనియాల వివాదము నుపశమింపచేయుట కై నియోజింపబడిన మధ్యస్థుల ఉపసంఘము వివాదమును పూర్తిగా విచారించి నిష్పక్షపాతమును లేని సంఘర్షణ నివేదికను యిటలీ ప్రభుత్వమునకును అబిసీనియా ప్రభుత్వమునకును వేరువేరుగా సమర్పించెనని చెప్పె. బ్రిటిషు ప్రతినిధియగు కెప్టెన్ యీడెన్ గారిని ఫ్రాన్సులోని నగరమగు ప్యారిస్‌లో పోయిన ఆగస్టు ౧౬ వ తేదివాడు ఫ్రాన్సుకును, బ్రిటనుకును, యిటలీకిని జరిగిన సంభాషణాల నివేదికను తెలుపకోరెను.

కెప్టెన్ యీడెన్ గారు అంతట ఆవివరముల నుగూర్చి ఉపన్యసించిరి. బ్రిటిషు ప్రభుత్వము తరపున కెప్టెన్ యీడెన్ గారును, ఫ్రెంచి ప్రభుత్వము తరపున మాన్సియర్ లవల్ గారును ఇటలీ అబిసీనియాపై యింత యుద్ధసన్నాహము చేయుచుండుటకు నిజమైన కారణము తెలియ ఇటలీ ప్రతినిధితో సంభాషించిరి. ... తెలిసి ... వారు ప్యారిసులో యిటలీ ప్రభుత్వమునకు కొన్ని సూచనల గావించిరి. కాబట్టి ప్యారిసు సూచనల అర్థము ఆగుటకుముందు ఇటలీ యెందువల్ల తాను అబిసీనియాపై యుద్ధము వహించుచున్నానని చెప్పినదో ఆవివరముల ను తెలిసికొనుట ముఖ్యము.

ఆవివరములు మరల కెప్టెన్ యీడెన్ గారి ఉపన్యాసాంతరము, ఇటలీ ప్రభుత్వ పక్షమున జాతిసమితి సమావేశమునకు ప్రతినిధిగవచ్చియుండిన బ్యారన్ అలాసీగా రిచ్చియుండిన ఉపన్యాసములో తెలుపబడినవి. అవి యిటలీ అబిసీనియాపై మోపబడిన నేరములు అందు మొదటిది ఏమనగా, అబిసీనియా ప్రభుత్వము దానిరాష్ట్రము నంటియుండు యిటలీ సంబంధములగు ప్రదేశములనుకూడ ఆక్రమించు కొని తన స్వాధీనములో చేర్చుకొనినదట. ఉదాహరణకు వాల్వాల్ ఉలావలు వివాదమును సూచించుట సరియేయగును. ఉలావలులో కొన్ని నెలల క్రిందట యిటలీ సైనికులకును అబిసీనియా సైనికులకును సంఘర్షణ జరిగియుండుటయు, ... ప్రపంచ యుద్ధభయమును పెట్టుటయు అందరికిని తెలిసిన విషయము లేగదా! ఆవాల్వాల్ యిటలీ తన ప్రదేశమనియు, అబిసీనియా తన ప్రదేశమనియు వాదించినవి. నిజముగా ఎవరి ప్రదేశమో నిర్ణయించుటకు వివాద పరిష్కారమునకై నియోజించబడిన మధ్యస్థుల ఉపసంఘమునకు అధికారమీయబడలేదు. అది ఎవరిదమదానిని ప్రత్యేకముగ నొక వ్యాసములో చర్చించవలసియుండును. ఇపుడు అవకాశములేదు.

ఇటలీ మోపిన రెండవనేరము ఏమనగా, అబిసీనియాలో యిటలీ ప్రభుత్వ పక్షమున రాజకీయ ప్రతినిధులగు అధికారులు ఉభయ ప్రభుత్వములమధ్య రాయబారులుగ పనిచేయుటకై యున్నారుగదా, — ఆఅధికారులను ప్రతిరోజును అబిసీనియావారు పైబడితన్నుటయో, యిష్టమువచ్చినట్లు తూలనాడుటయో జరుగని రోజు లేదట!

మూడవ నేరము యేమన అబిసీనియాలో నుండు యిటాలీయులను,వారి ఆస్తులను సొత్తులను అబిసీనియావారు అధికముగా బాధించుచుండురట. ఇట్టిబాధలకు అంతమే కనబడుట లేదట.

ఈబాధలు అబిసీనియాలోని యిటాలీయులకు మాత్రమేయైనచో యెట్లో ఓర్చుకొనియుండవచ్చును. కాని అబిసీనియావారు ఇటలీప్రభుత్వమునకు చెందిన సోమాలిలాండు. యిరిట్రియాలలో గూడ జొరబడి యిటాలీయుల ప్రాణములకును ఆస్తులకును నష్టము కలిగించుచుండుట యెంతకాలము యిటలీప్రభుత్వము సహించియుండగలదు?

అందులోను ఇటలీ అబిసీనియాకు యిదివరలో 4000 రైఫిల్సును, పదిలక్షల రాండ్లమందు ద్రవ్యమును యిచ్చియుండె. అందులో మొదటి అమ్మకమునకు రావలసిన 1900000 లైరలు (ఇటలీదేశపు నాణెము)గాను అబిసీనియా చక్రవర్తి యింకను యిటలీకి 846000 లైరలు బాకీయున్నాడు. అబిసీనియా యిటలీకి యింత బాకీయుండియు పైజెప్పినట్టిచర్యలు చేయుచుండుట యిటలీకి యెంతయు దుర్భరము.

దుర్భరమనుమాటటుంచి యిటలీప్రభుత్వము తనజాతీయుల ధనప్రాణములకు కలిగించుచుండు నష్టమును చిరకాలము ఉపేక్షించుచు ఉండజాలదు. ఇదివరకెన్ని హెచ్చరికలు చేయుచుండినను లాభము కనిపించలేదట. 1923లో అబిసీనియా జాతిసమితి కౌన్సిలులో ఫ్రాన్సుయొక్క బలాత్కారముచే చేర్చబడినది. ఇటలీకి అప్పుడే యిష్టము లేకపోయినను యెట్లో ఫ్రాన్సుయొక్క ఒత్తిడిచేతనే సమ్మతించినారట. జాతిసమితిలో సభ్యులుగానుండు దేశములు నాగరిక ప్రభుత్వములై యుండవలయునుగదా, యీ ప్రకారముగా దోపిళ్లు హత్యలు జరుగుచున్నను వాటిని నిరోధించుటకు తగినయేర్పాట్లుచేయని అబిసీనియా యిక యెంతమాత్రమును నాగరిక రాష్ట్రములతో సమానముగా జాతిసమితిలో నుండుటకు అర్హతగలదికాదు అని బ్యారన్ అలాయిజీగారు తమ ఉపన్యాసమును ముగించిరి.

అయితే యీ నేరములు మాత్రమే యిటలీని యుద్ధమునకు ప్రేరించుచుండుటకు తగిన కారణములని నమ్ముటకు వీలులేదని బ్రిటను దేశమున్ను, ఫ్రాన్సు దేశమున్ను కూడ యెరుగును. కనుకనే ఆరెండు దేశముల ప్రతినిధులును ప్రత్యేకముగా యిటలీ ప్రభుత్వ ప్రతినిధులతో యిష్టాగోష్టి సంభాషణలుజేసి వాస్తవమేమోయని గ్రహించగా వారనువహించినట్లేని జమైన కారణములు ఆర్థికములని తేలినవి. ఇట్లనుటచే యిటలీ దేశము అబిసీనియాపై మోపిన నేరములలో అంతయు నిరసించవగినదేయని కాదు. అన్ని వివరములు నిజముగాక పోవచ్చును, కాని మొత్తముమీద అబిసీనియాలో ప్రభుత్వపాలనా విధానము నడిచిన పద్ధతి పై పటుత్వముగలదిగ లేదనువదియు, ప్రభుత్వము మంచి పటుత్వము లేనప్పుడు అబిసీనియా దోపిడిగాండ్రకును, హంతకులకును దాగుకొనుటకు స్థానముగా నుండుట అంత నమ్మరానిది కాదనియు బ్రిటిషువారి యొక్కయు ఫ్రెంచివారి యొక్కయు అభిప్రాయమే. అయినను యింతకంటె తీవ్రమైన ఆర్థిక కారణములుగాని యుద్ధమునకు లనగలుగునట్టి నష్టమునుయెదుర్కొనుటకు యిటలీని సమ్మతింపచేయదని వారి విశ్వాసము. ఆ విశ్వాసమే సత్యమైనది.

ఇటలీ ప్రభుత్వప్రతినిధులతోటి సంభాషణలలో బ్రిటిషు ఫ్రెంచి ప్రతినిధులకు ఇటలీలో జనసంఖ్య యుద్ధానంతరము చాల హెచ్చినదనియు, ఆ వృద్ధియైన జనసంఖ్యకు ఉండుటకు స్థలమును, తినుటకు ఆహారమును, కట్టుకొనుటకు గుడ్డయును కావలసి యున్నవనియు స్పష్టమయ్యెను. ఇందుకై క్రొత్త ప్రదేశములను యిటలీ వెదకుచున్నదని తేటపడెను.

కావున ఈ అంశములకు తగినట్లు బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధియు, ఫ్రెంచి ప్రభుత్వప్రతినిధియుకలిసి కొన్ని సూచనలను తయారుచేసి యిటలీకి తెలిపిరి. ఇటలీ సమ్మతించినచో తర్వాత అబిసీనియాకు తెలిపి సమ్మతింపజేసి, ఆటుపిమ్మట ఆసూచనలను జాతి సమితి కౌన్సిలులో సమ్మతింపజేయుటకు అనుకొనియుండిరి.

ఆసూచనలేమిటివి? మొదట అబిసీనియాలో మంచిపటుత్వముగల నాగరిక ప్రభుత్వమును స్థాపించి ధన ప్రాణములకు గట్టి సంరక్షణము యొసగు యేర్పాట్లు జేయుటకై ఒక సూచన. అబిసీనియా ప్రభుత్వపరిపాలనను నాగరికపద్ధతిపై యేర్పాటుచేయుటకు ప్రవీణులగు కొందరిని నియోజించవలసినదని జాతిసమితిని కోరవలెను. జాతిసమితి ఆట్టిప్రవీణుల కమిటీని యేర్పాటుచేయవలెను. ఆకమిటీ అబిసీనియాలో యిటలీకి సంబంధముగలది యేదికలదో దాని నంతయు ఖద్రముజేయుటకు ప్రత్యేకమైనకట్టుబాట్లు చేయవలెను. మరియు అబిసీనియాలో ప్రకృతియిచ్చిన సంపదను యింకను యెక్కువ వృద్ధిజేయుటకు ఆకమిటీ యత్నించవలెను. అబిసీనియాలో విదేశీయులు నిర్బంధములు లేక వ్యవహరించుటకు అబిసీనియా ప్రభుత్వము అంగీకరించవలెను. ఈ సూచనలను అబిసీనియా అంగీకరించి, జాతిసమితి కౌన్సిలు ముద్రపడిన తర్వాత యేయేప్రదేశములు యెవరికి చెందవలెనో ... జేరి పరిష్కరించుకొనుటకు అభ్యంతరము లేదు. తుదకు బ్రిటను, ఫ్రాన్సు, ఇటలీ, అబిసీనియా కలిసి మరల క్రొత్త సంధిని యేర్పరచుకొనవలెను.

ఇవి ప్యారిసు సంభాషణలలో యిటలీకి చేయబడిన సూచనలు. ఈసూచనలను యిటలీ అంగీకరించలేదు. ఈ సూచనలలో యిటలీకి సమ్మతిని కారిక చాలదట, అది యిటలీ

[౧౨ వ పేజీ చూడుడు]

గోలకొండ గ్రంథాలయము

కాకతీయ సంచిక

సంపాదకులు శ్రీ. మారేమండ రామారావుగారు ఎం. ఏ. బి. ఇ. డి. ప్రకాశకులు ఆంధ్రేతిహాస పరిశోధక మండలి, రాజమహేంద్రవరము. పుటలు 330 + ౧౦౦. సైజు డబుల్ క్రౌను. వెల ౪ రూపాయలు కర్దారు.

సుమారు రెండు సంవత్సరములకు ఓరుగల్లు కాకతీయ ఉత్సవము బ్రా॥ సిరిగూరు హనుమంతరావుగారి యాజమాన్యమున జరిగినవి పత్రికా పాఠకులకు జ్ఞాపకముండును. ఆసభకు కార్యదర్శిగా నుండిన రాళ్ళబండి సుబ్బారావు ఎం. ఏ. గారి యొక్కయు, వారి స్నేహితుల యొక్కయు కృషియొక్క ఫలితముగా నిప్పుడీ సంచిక వెలువడినది. ఈ చారిత్రిక పరిశోధక మండలివారు రెండు మూడేండ్ల కొకమారు ఒక్కొక్క ఆంధ్ర చారిత్రిక ఘట్టమును లేవనెత్తి ఆ విషయికమగు చరిత్రనంతయు బయట వేయుచున్నారు. ఈ పద్ధతి చాల ప్రశంసనీయమైనది. ఇంతవరకు వారు రాజ రాజ నరేంద్రసంచిక, కళింగ సంచిక ప్రకటించినారు. ఇది మూడవ సంచిక. ఇంకను ఇట్టి సంచికలు ప్రకటించుట కెన్నియో యవకాశము లున్నవి. విజయనగర సామ్రాజ్య సంచిక యొకటి ముఖ్యమైనది. రెడ్డి చరిత్ర, ఆంధ్ర భృత్యుల చరిత్ర, చాళుక్య చరిత్ర ఇత్యాది వెన్నియో కలవు. అవియు శీఘ్రముగనే కావలసినట్టివి.

ప్రస్తుత విషయమును గురించి చూడగా యీ సంచికకై ద్రవ్యమిచ్చిన వారందరు నిజాం రాష్ట్రవాసులే యనుట మొదట గోచరించును. బ్రిటిషు ప్రాంతపు రాజ పోషకులకు వీరకుగలేదో వారియ్యలేదో యేమోపాపము. రెండవది యిందలి వ్యాసకర్తలు పెక్కురు ఈ రాష్ట్రము వారున్నారనుట చూడ సంచికా సంపాదకత్వమువారి విశాల దృష్టిని వెల్లడించుచున్నది. సాధారణముగా నిజాం రాష్ట్రములో పరిశోధకులు, పండితులు, కవులు లేరను దుర్భ్రాంతి [illegible] అనేక స్థలముల ప్రకటించు [illegible] అనేక బ్రిటిషాంధ్ర [illegible] ప్రకటించుటకు పోవ్రుజయు సంభవించుచున్నది. [illegible] మన కాకతీయ సంచిక [illegible] ప్రశంసించుట [illegible]. ఈ సంచికలో చరిత్ర, వాఙ్మయము, సాంఘికము విశేషముగా [illegible]. కాకతీయ చరిత్రను సంపాదకులు మారేమండ రామారావు గారు సూక్ష్మముగా [illegible] వ్రాసి [illegible]. [illegible] వ్యాసకులు [illegible] గొప్పవారు [illegible] కలవు. [illegible] సమంజసముగా [illegible] యున్నది.

[illegible] గారి యొక్కయు, [illegible] యొక్కయు, [illegible] యొక్కయు [illegible] వ్యాసములు చాల [illegible] విలువగలవై యున్నవి. మొత్తము ౩౦ వ్యాసములు. 33 చిత్రములు, 12 [illegible] పటములు. సుమారు 100 పుటలలో [illegible]. 50 పటములు [illegible] హైదరాబాదు [illegible] సర్వ్యాజలిని [illegible] చాల విలువగలవి. గ్రంథ భాషాన్ [illegible] యీ సంచిక వెలువడినది. [illegible]

[illegible] అవి ప్రాచీనమని 2 కట్టడములు [illegible] అభిలషణీయము [illegible] పూర్వమైనవని [illegible] చెప్పనవి. [illegible] ఆంధ్రపురుషులెవ్వరు [illegible] మెట్టు [illegible]

ప్రకటించియుండిరి. అది పార్వతీపరమేశ్వరుల విగ్రహములని వారు భావించిరి. కాని అవి అట్లుకాదు. అవి చారిత్రిక పురుషులవి.

అవిగ్రహముల ఫోటోను తీసికొని ఆ శాసనమును ప్రకటింపవలసి యుండెను. ఆదేరామప్పగుడిలో నాలుగుమంటప స్తంభములపై నాలుగు ప్రక్కల చాల సుందరములగు నాట్యచిత్రములు చెక్కబడి యున్నవి. అవి ఆకాలమందు జాయసేనాని వ్రాసిన సంస్కృత నాట్యశాస్త్రమును బట్టి నిర్మింపబడినవందురు. ఆ పటములు ముద్రింపలేదు. పైగా ఆగ్రంథము ఎంతో తంజావూరులో నున్నదని యందురు. దీని ప్రతిసంపాదించక పోయిరి. దాని వివరమునైనా తెలుపకపోయిరి. మూడవది కాకతీయుల కాలమందలి జైనవాఙ్మయ చరిత్రను, శైవవాఙ్మయ చరిత్రను, జైనవాఙ్మయములవలన కాకతీయుల నాటి ఆంధ్రుల సాంఘిక రాజకీయస్థితి యెట్టిదో యేపరిశోధకుల చేతనైనను వ్రాయించియుండిన బాగుండెడిది. నాల్గవదేమన కాకతీయ సంతతివారిప్పుడు బస్తరురాజ్యమును (మధ్యపరగణాలలోనిది) పాలించుచున్నారనియు వారియింటిపేరప్పు డిప్పటికిని కాకతీయయని యు తెలియుచున్నది. ఆబస్తరుచరిత్ర వ్రాసిన గద్వాలచరిత్రకన్న ఎక్కువ సామీప్యసామ్యస్థితిగాంచినలో పడియుండెడిది. ఇట్టివి కాకతీయసంచికానుబంధముగానైనను ప్రకటించిన నీకొద్దిలోపము తీరిపోవునని యభిప్రాయపడుచున్నాము. అయినను ఇవిముఖ్యలోపములనియు, నందుచే దీని విలువ తగ్గెనని యు మేము చెప్పము. చేసినంతకృషికి అసామాన్యకృషియే యనవలెను.

[illegible] మనోరమ

[illegible] ప్రకాశకులు వ్యాసనిష్ఠుడు, మేలువారి, యాలమంచిలి, విశాఖపట్నం. 16 పుటలు. ఇది యింగ్లీషులో వ్రాయబడినది. [illegible] సంబంధ [illegible] ఫలము [illegible] శ్రీరాములవారు [illegible] యున్నట్లు [illegible] తెలియును. కావ [illegible] చక్కని [illegible] చదువు [illegible] ప్రకటించుటకు [illegible] యిది.

అదృశ్యములగు జీవుల ప్రభావము

(౧౦వ పేజీ తరువాయి)

సిమ్లా

ఇప్పటి సత్సంగ సభవారును, సనాతనధర్మ సభవారును మా కవకాశము గల్పించి యుపన్యాసములు చేయించిరి. పలువురు మరణానంతర జీవులతో మాట్లాడ నిష్టముగలవారికి వినయమైన తత్త్వముల బోధించితిమి!

ఒక ముసలమ్మ చనిపోయిన తన మనుమరాలితో మాట్లాడగోరి మాసాయము నపేక్షించెను. సమావేశమునందు ఆమె కోరిక తృప్తికరముగా నెరవేరెను. తాను తనను తన నివాసమున సంతోషముగా నుండెననియు తనకై అవ్వగారు దుఃఖించవలదనియు చెప్పి బాలిక జీవుడు బ్రతిమాలుకొనెను. ఆ సందర్భమున అవ్వగారి ఇతర మిత్రులయొక్కయు బంధువుల యొక్కయు జీవులుకూడ వచ్చి సంసారము సంబంధమైన విషయములలో ఆమెకు ఆలోచనలు చెప్పిరి!

తేనీరు అడుగుట

బాలిక జీవుడు "నాకు తేనీరు యిప్పించు" మని అడిగెను. వెంటనే తేనీరు తెచ్చి సమావేశపు గదిలో ఉంచబడెను. తేనీరు తక్కువ మాత్రము కాలేదు. యథార్థ మేమనగా, జీవులయిట్టి వస్తువులు తెచ్చిపెట్టుటతో సంతోషించుచున్నారని కొందరు చెప్పుచున్నారు. ఇట్టి విషయములను ఊహలపైన సిద్ధాంతీకరింపగూడదు. పరలోకమునున్న జీవులు చెప్పిన గాని నమ్మ వలనుపడదు. జీవిత కాలమున నీ బాలికకు తేనీరుపైన చాల ఇష్టమనియు, తుది కాలమున వ్యాధిలో వైద్యులు పథ్యముపెట్టి తేనీరు త్రాగనియ్యకుండిరనియు తెలిసినది! పాపము, ఇక్కడ ఆ కోరికను అట్లే పరలోకమునకు వెంట గొనిపోయినది కాబోలు! ఇంత వర్ణనము కాగానే మనసులోని మాట బయట పడజేసినది!

స్వప్న దర్శనము

"కలలో నీకు కనుపడెదను" అని ఆబాలిక అవ్వగారితో చెప్పియుండెను. తదనుసారమే, నియమిత సమయమున నాబాలిక పిలుపులను ఆమె వినెను. పిల్ల కంఠస్వరము స్పష్టముగానే వినవచ్చినది కనుక లేచిన పిమ్మట మరల సంభాషణము జరుగలేదు. తరువాత కొంతకాలము ఆబాలిక జీవుడు మరలవచ్చి చేసిన సంభాషణలో వెనుకటి రాత్రి తాను అవ్వగారికి స్వప్నములో కనుపడిన సంగతి నిర్ధారింగా చెప్పెను. అట్టి స్వప్నము ఆ ముసలమ్మకు అంతకు ముందు, మనుమరాలి మరణము పిమ్మట ఎప్పుడును రాలేదట! "కలలోనైనా కనుపడరాదా" [illegible] ఒక సారియైన ఆ విధముగా కనుపడలేదట!

సంరక్షకుడగు జీవుడు

జబ్బలపురములోని యొక వైద్యశాఖాధికారి కొక కుమారుడు చనిపోవునప్పటి కా బాలునకు వ్రాయుటయైన రాలేదు. ఆబాలుని జీవుడు పిలువబడునపుడు అతనితో సంరక్షకుడగు జీవుడు కూడవచ్చెను. ఈ సంరక్షకుడు, రఘుపతి భగత్ సింగనియు తాను ఆబాలుని సంరక్షకత్వమువహించి యుండెననియు, చెప్పెను. తరువాత సంరక్షకుడు బాలుడు చెప్పదలచినమాటలు చెప్పెను. గొప్పస్థలములో నుండెనను బాలునకు సుఖములేదనియు, బాలుడు తిరచుగా తనతలిదండ్రులను జ్ఞాపకము చేసికొని మనస్తాపము పొందుచుండుటయే అసౌఖ్యమునకు కారణమనియు సంరక్షక మహాశయుడు చెప్పెను. ప్రతిదినమువచ్చి పొమ్మని తండ్రికోరెను. బాలుడును అదేకాంక్షించెను కాని సెలవు మాత్రము కలుగలేదు. ప్రతిదినము బాలునికొరకు కేకలు బాధగానుండుననియు తనవట్లు చేయుట అనుకూలము కాదనియు సంరక్షకుడు చెప్పెను. భగవద్భజనచదవమని తత్త్వబోధకములు[illegible]

ను. మహాదాశయము పూర్తియైనట్లుగా నున్నది. వినువారికి ఆశ్చర్యము కలిగించునట్లు [illegible] "జీవునకు కేల ఏర్పడెను?" అనియడుగగా, అతడిట్లనెను? "నిర్జీవములు గద్దపిట్టను ఎగురగలవు?" ఈజవాబునకు అందరు నిరుత్తరులైరి.

జీవుడు విద్యుచ్ఛక్తిని కలిగించుట

"నీ సంరక్షణయందున్న బాలజీవుడు తాను ఉన్నట్లు ఏదైనదాఖలా చూపింపగలడా?" అని ఒకరు ప్రశ్నించగా, "అవును, నాలుగు, అయిదు నిముషములు తాళుడు" అని జవాబు చెప్పెను. తరువాత ఆవైద్యాధికారి ఎడమచేతి వ్రేళ్లకు పైన చెప్పిన ప్రకారము విద్యుచ్ఛక్తి [Electric shock] తగిలినది! ఈసాదృశ్యమునకు అందరును ఆశ్చర్య చకితులైరి.

దానధర్మముల కోరిక

ఒక పెద్దమనిషితల్లి జీవుడు వచ్చి కొడుకుతో సంభాషించి, అతనికీవించితనకేసుక కొందరు పేదవిద్యార్థులకుభోజనము ఏర్పాటు చేయవలసినదని తనకోరిక తెలిపెను. ఇదియే అతల్లి తనకుమారుని కోరినదానము!

అన్నగారి ఆలోచన

ఒకరికి చనిపోయిన అన్నగారి జీవుడువచ్చి కుటుంబవిషయములలో మంచిఆలోచన చెప్పెను. మృతునకు మరణానంతరముకూడ కుటుంబ వ్యవహారములు తెలియుచుండినట్లును తన బంధుజాలముల యోగక్షేమములందు దాసక్తి యుండినట్లును కానవచ్చినది. అతనికి యింగ్లీషు వచ్చియుండలేదు. కాని సందేశము యింగ్లీషుభాషలో యియ్యబడుచుండెను. విచారణమీద తెలిసినసంగతి ఏమనగా అతనివెంట ఒక మార్గదర్శియుండెనట! అతడు మనవానికి దుబాసీగా పనిచేయుచుండెనట! కొంతప్రయత్నము తర్వాత అతడు స్వతంత్రముగానే మాసహాయములేకయే సందేశముల నందుకొనసాగెను. పూర్వము యీగృహస్థుడు పరలోకధనము నభ్యసించియుండెననియు తగినతోడ్పాటు లేనందున అతనికి పొరపాట్లు గలిగెననియు తెలిసినది.

చదువుకొనినజీవుడు తోడ్పడుట

భౌతికప్రపంచమున జీవించియున్న కాలము చదువుకొననివానిజీవునకు చదువుకొనినజీవుడు సాయపడుటజరిగినది. ఒకసిక్కు గృహస్థుడు నిరక్షరుడుగా చనిపోయిన తండ్రి జీవునితో మాట్లాడగోరెను. ఈ కుటుంబమునకు మిత్రుడుగానుండి చనిపోయిన యొక యింగ్లీషు వాడు మననిరక్షించి జీవునికి తోడ్పడి ఈ చిక్కును వదలించెను. అయిదునిముషములలో తండ్రి తనమిత్రుని వెంట గొనివచ్చెను. తరువాత జోడుబోర్డుద్వారా ధారాళముగా సంభాషణ జరిగినది. ఈరెండవజీవుడు మహాచతురుడైనవాడు. తనభావములను బాగుగా తెల్లపరచగలిగెను. తనశైలియొక్క పోకడను, ఇతర స్పష్టచిహ్నములను సందేశముపోవునట్లు ప్రకటించెను.

జీవులను భవిష్యత్తు అడుగుట

జనులు భవిష్యత్తునుగురించి జీవులనుప్రశ్నించిరి. కాని జీవులు దైవతములని తలచుటకు వీలులేదు. జీవులు మనకు సరియగు మార్గమున నడపింపగలరు కాని ఐశ్వర్యము, గౌరవము, ఇచ్చుటగాని ఇంద్రియసౌఖ్యముల సమకూర్చుటగాని కలుగదు. ప్రాపంచిక విషయములందు మనకు ఆలోచనచెప్పుట జీవుల కర్తవ్యము కాదు. పరలోకమున క్షేమము కలిగించుట వారిపని. వారు మీ ప్రస్తుతజీవిత విషయముల గూర్చి మాట్లాడుట, అట్టి కారణము వారికి తోచినందువలన కలుగుచున్నది. కాని మీ రడిగినంతమాత్రమున వారట్లుమాట్లాడరు. జీవులతో సంభాషించుట, అదృష్టపరిశోధనము వంటి ఇంద్రజాలమునకు ఉపయోగించుకొనగోరినచో, మనము మోసములో పడెదము.

(బొంబాయి క్రానికల్)

మరణానంతర జీవులతోడి సంభాషణములు మొదలగు వ్యవహారములందు విఖ్యాతుడగు శ్రీయుత వి. డి. ఋషి బి.ఏ.,ఎల్. ఎల్. బి.గారు శ్రీమద్ధర్మపత్నియగు శ్రీమతి ప్రభావతీబాయి గారిని వెంటగొని ఉత్తర హిందూస్థానములోని ఢిల్లీ, లక్నో, కాశీ, అయోధ్య, కలకత్తా, సిమ్లా మొదలగు స్థలముల దర్శించి, ఆయాప్రాంతములందు సమావేశములు జరిపి మృతకుల జీవులతో ప్రతికియున్న వారికి సంభాషణల ప్రదర్శించిరి. వీరి స్వానుభవము లు వారి వ్రాతల ప్రకారము ఈ క్రింద వివరింపబడినవి. వీరు బొంబాయివాస్తవ్యులు. చాలకాలము నుండి ఈ పరిశోధనమునందు పేరుగాంచియున్నారు. వీరిటీవలనే యూరపు వెళ్లివచ్చిరి.

గో. ప. సం.

ఆంధ్రులకు
80 లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికి ముఖ్యసాధనము గోలకొండ పత్రికా పోషణము

గోలకొండపత్రిక

GOLKODA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam s Dominions

వర్తకులకు
నైజాం రాష్ట్రమందలి సర్వ జిల్లాలలోని ఆంధ్రులలో మీ వ్యాపారాభివృద్ధికి సాధనము గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol 10	సెప్టెంబరు 12 వ తేది 1935 సం॥ గురువారము	No 35

అదృశ్యములగు జీవుల ప్రభావము

శ్రీ వి డి ఋషి, బి ఏ, ఎల్ ఎల్ బి

ఢిల్లీ

మొదట మేము ఢిల్లీ వెళ్ళితిమి. "పరలోక" మను పత్రికకు సంపాదకులగు కేదారనాథ శర్మగారు మమ్ము కలిసికొని హిందూ కాలేజిలోని విశాలమగు హాలు (కూటమి) లో సభ సమావేశపరచిరి. అచ్చట నేను యూరోపు ఖండములో నాకు కలిగిన అనుభవములను తెలిపి, లండను నగరమున నేను సంపాదించిన జీవుల ఛాయాపటములను చూపించితిని.

ఆ విషయమున కుతూహలము కల యనేకులకు సమావేశములు (Seances) ఏర్పరచితిని. అట్టివారు తమకిష్టులగు చనిపోయిన బంధుమిత్రులనుండి సందేశములు పొందిరి. ఈ సంభాషణములు సాధారణముగా సహజలేఖనముల (Automatic writings) మూలముననను, ఊజా బోర్డు (Ouja Board) సహాయమువలనను జరిగినవి. వచ్చినవారందరును ఈ రెండవ పద్ధతినే ఎక్కువగా మెచ్చుకొనిరి. ముందుపంపిన సందేశము వేగముగా అందుకొనినవారు ఈ రెండవ పద్ధతిని సుపయోగించుకొనలేరు. కానిదీనియుపయోగమును గూర్చి అచ్చెరువొందిరి. కొన్నిసారులు జీవులు సందేశమిచ్చినప్పుడు వారి బంధుమిత్రులు చాల ఖిన్నులై దుఃఖించి కన్నీరు కార్చిరి.

ఒక సిక్కు మహాశయుడు ఈశ్వరుని జీవుల అస్తిత్వమును నమ్మనివాడు. ఆయనను అట్టి జీవి శ్వాసములవలన సందేశములు వచ్చుటలో నెట్టి అటంకమును కలుగలేదు. మొట్టమొదటి ప్రయత్నములోనే తృప్తికరములగు ఫలితములు కలుగుట చూచి అతడు చకితుడయ్యెను. అతనికి సూచింపబడిన పద్ధతిప్రకారము సాధన చేయుటవలన మూడుదినములలోనే అతడు సందేశములను స్వతంత్రముగా పొందగలిగినప్పుడు అతనికి కలిగిన ఆశ్చర్యము అమితముగా నుండెను. ఇతరులు కొన్నిసారులు ప్రయత్నించినను [illegible] తగాని ఫలితములు కనిపించలేదు. ఇట్టివారిలో నొక పెద్దమనిషి మేము ఢిల్లీనుండి బయలుదేరిన తరువాత మాకిట్లు వ్రాసెను. "గడచిన మాసముయొక్క 24 తారీఖు మొదలు నా ప్రియభార్యనుండి నాకు సందేశములు సహజలేఖనము ద్వారా వచ్చుచున్నవని తెలుపుటకు సంతోషమగుచున్నది. ఈయుదయమున నా తండ్రి నాకు చాల ప్రోత్సాహకరములగు సందేశముల నందించుచున్నాడు. వాని సారాంశమిది "చనిపోయిన నీ తండ్రిని నేను, ఇతర మృతబంధువులతో నేను మాట్లాడవలయునని కుతూహలపడిన నా [illegible] నేనిచ్చట [illegible] ఇంగ్లీషున మాట్లాడె [illegible] తరువాత ఇంగ్లీషున వ్రాసెను. ఇక నా భార్య, తన సందేశములు [illegible] హిందీలో నిచ్చును ఇదంతయు [illegible] ఉపకారము. ఇది నాకు [illegible]"

ఇతర పరిశోధనలలో, చనిపోయిన మిత్రుల జీవులు, లిపచిహ్నములను, వినిపించి, దాఖలా లుపయోగించిరి. తమ ప్రాపంచికములగు కోరికలు తృప్తికరముగా నెరవేరినవని వక్కాణించిరి. రెమ బంధువులను ప్రమాణబుద్ధి గలవారుగ నుండుమని ప్రబోధించెను. కొన్నిసారులు ఈజీవులు, గొప్పవైద్యులు సహితము నిదానము చేయజాలని తీవ్రవ్యాధుల పరీక్షించి, వాటికి చికిత్స విధియునుకూడ తెలియజేసెను. వ్రాయుట అలవాటులేని జీవులకు వ్రాత నేర్చిన ఇతర జీవుల సహాయము కోరవలసివచ్చినది.

లక్నో

ఇచ్చట హత్యచేయబడిన యొక మానవుని జీవుడు తనసమీపబంధువునితో మాట్లాడి, తానే సందర్భములలో భౌతికప్రపంచమును వదలవలసివచ్చినదో గూర్చి చెప్పెను. ఈ జీవుడు తనను చంపినవానిపై పగ చూపక తన బంధువులనడిగినాడని చెప్పెను.

రెండేండ్లయినను నిండకముందే చనిపోయిన యొక పాపము తనకుమాత్రమే సైగలతో నొకరికి తెలిసికొనగోరెను. పెద్దవాడై చనిపోయిన వేరొకని జీవిని పిలిచి దానిద్వారా పిల్లవిషయమై సమాచారము తెలిసికొనవలయునని నేను ఆలోచన చెప్పితిని. ఈపని చేసినతరువాత పిల్ల జీవునివిషయమై చాలసంగతులు తెలిసినవి. ఈ పిల్లజీవిని "శ్రీరాలను నొకరక్షకుడు చూచుకొనుచున్నా" ననియు, పిల్లజీవుడు క్రమముగ వృద్ధిగాంచుచున్నాడనియు చెప్పె. ఈపెద్దజీవుడు తనకుమారుని వద్ద తన క్షేమవార్త తెలుప వలసినదని కోరెను.

ఒకనికి పెద్దపిల్లలు చనిపోయిరి. అతడు వారినిగురించి తెలిసికొన కుతూహల పడెను. కాని అతనికి జీవుల అస్తిత్వమునుగురించి విశ్వాసము లేదు. ఇతరుల అనుభవములు నతడు నమ్మువాడు కాడు. కనుక అతడచ్చట సమావేశమైనవారితో నాలోచించిన మీదట తానే సమావేశములో పాల్గొననిశ్చయించెను. అతని అవిశ్వాసభావము సందేశము రాకకు అటంకము కలిగించునేమో యని సంశయించితిమి. కాని మొట్టమొదటి ప్రయత్నమునందే మంచి ఫలితములు కానవచ్చినవి. అతని తండ్రిజీవుడు వెంటనే వచ్చి తనదాఖలా చెప్పుకొనెను. తన సంగతులేకాక ఇతరబంధువుల జీవుల గురించియు సమాచారములు తెలిపెను.

తరువాతి సమావేశములో అతడు తనసోదరుని జీవుని పిలిచెను. ఆ సోదరుడు, పాపము, మంచి వృద్ధికొచ్చినవాడు; విశ్వవిద్యాలయపు డిగ్రీలనుపొందినవాడు. ఈజీవుడు వెంటనే వచ్చి తన సోదరుని ఊరడిల్లజేసెను తన ఉపాధ్యాయునికి నమస్కారములు చెప్పుమని నరలిపరల హెచ్చరించెను! (పాపము చనిపోయిన విద్యార్థునికి తనగురువుపైన ఎంతభక్తి, ఎంత ప్రేమ!)

కాశీ

ఇచ్చటిపురమందిరము (Town Hall) లో స్థానికసనాతనధర్మ సంఘమువారు నాకొక సన్మానపత్రమర్పించిరి. దానిలో వారు నాసేవను కొనియాడిరి. (సనాతనులు ఎప్పుడు పితరులకు శ్రాద్ధములు చేయుచుందురుకదా. కనుక ఋషిగారియందు వారికి భక్తి ఎక్కువ కాబోలు!)

ఇచ్చటకూడ జిజ్ఞాసువులగు పలువురికొరకు సమావేశములు చేయబడినవి. కొన్నిసారులు, జీవుల సందేశములు సహజలేఖనముద్వారా వచ్చినవి. కాని అభాషలు నాకు తెలియనివి అయినవి. పెన్సలుపట్టుకొనినవాని చేతినితాకి కదలించిన తరువాత, వ్రాత ఆరంభమగుచుండెను. బెంగాలీభాష, నేపాలీభాష, ఇతరభాషలలోకూడ ఇట్టివ్రాతలు వెలిసినవి. వ్రాయించుచున్న జీవుని సందేశము పూర్తికాగానే పెన్సలుపూనియుండిన మానవునిచేయి తటాలున ఆగిపోవుచుండెడిది! దీనివలన వ్రాయించుచున్నశక్తి వ్రాయుచున్నవానిదికాక భిన్నమైనదని తెలియుచుండెను. ఒక మర్యాదస్థుడు చనిపోయిన తన భార్యవద్దనుండి సందేశము పొందిన తరువాత ఇట్లు తనసంతోషమును ప్రకటించెను. "ఇట్టి అద్భుతములను ప్రదర్శనములకుగాను మిమ్ము ప్రశంసించుటకు మాటలు చాలవు. చనిపోయిన తరువాతకూడ నా భార్య నాయందు బద్ధానురాగయై యున్నదను సంగతి నన్ను ఆనందవార్ధిలో నోలలాడించుచున్నది. ఇది నమ్ముటకు వీలులేనంత గొప్ప సత్యము! యథార్థము!!"

నేపాళము

ఇచ్చటకూడ కొన్నిదినములనుండి సమావేశములు జరిపితిని, తృప్తికరములగు ఫలితములు లభించినవి.

శివను

తరువాత బిహారుప్రాంతములోనిదగు ఈ స్థలమునకువచ్చి సమావేశము జరిపితిని. ఇచ్చటి సహకారసంఘముయొక్క వ్యవస్థాపకుడు చనిపోయిన తన కుమారునితో భాషింపగోరెను. ఈబాలుడు పాపము విషాదపరిస్థితులలో దేహము చాలించెను. అతుడి సమయమున తండ్రి అతనిదగ్గరలేడు. బాలునిజీవుడు వెంటనేవచ్చి తండ్రి నూరడించెను. ఆజీవుడు, "నాతమ్ముని నావద్దకి పంపుము" అని పలుమారు యాచించెను. సహజముగానే, యీ కోరిక తండ్రికి దుఃఖదాయకముకదా. కనుక, ప్రశ్నించువాడు మరల మరల ఈవిషయమును వివరింపుమని కోరగా, "తమ్మునిమీద నాకు చాలప్రేమ. కనుక అతని చూడవలెనని యున్నది" అని సమాధానము చెప్పెను.

అయోధ్య

ఇచ్చట మాతో మాట్లాడిన పెద్దమనిషి చాల దీనావస్థలో నుండెను అతని ప్రియపుత్రుడు చనిపోయినందున దుఃఖసముద్రము [illegible] మునిగియుండెను. అతడు తన పుత్రుడెక్కడ నున్నాడనో తెలిసికొన కుతూహలపడుచుండెను. శరీరదౌర్బల్యమువల్ల అతడు సభాలకపోయినందున అతని కుటుంబమువారు సమావేశమున పాల్గొనిరి. జీవులుండు లోకమునయున్న అతనికుమారుని జీవుడు వెంటనేవచ్చి తండ్రికి ఊరటచెప్పెను. ఆసందేశములవినిన బంధువర్గము కన్నీరు కాల్వలుగట్టెను.

కలకత్తా

ఇచ్చటి మా సమావేశములలో, అనేకమిత్రులు చనిపోయిన తమ ఇష్టబంధువులతో సంభాషించి వారి సందేశముల పొందిరి. కొన్నివేళల ఉత్తసందేశము లందిచ్చుటతో తృప్తినొందక, ప్రాపంచిక వస్తువులపై తమకుగల కోరికల ప్రకటించిరి! ఒక బాలుడు గాలిపటము ఎగురవేయుచు అకస్మికముగా ప్రాణములు విడిచెను; అతని జీవుడువచ్చి, తనకు పిండివంటలును మిఠాయియు పెట్టించమని తండ్రిని కోరెను. మరియొక బాలజీవుడు మధురాహారమును, వేరొకజీవుడు మామిడిపండును పెట్టుమని అడిగెను. ఈ అన్ని స్థితులలోను, జీవుడు, ఆ వస్తువులు తనకు ఎట్లు పెట్టవలయునో ఆ పద్ధతిని కూడ వివరించెను. విచారస్థితిలో ప్రాణముల బాసిన యొక సైమానికుడు తనతల్లికి, సోదరికి, మిత్రులకు కడుజాలిగొలుపు సందేశములంపి, తన దాఖలాలు ఎన్నియో విధముల చూపెను. కొన్నివేళలబల్లమీద జీవుని నిష్క్రమణము (వెళ్ళిపోవుట) తెలుపు చప్పుడు వినిపించలేదు. దానిని బట్టి జీవుడు ఇంకను ఏదో చెప్పదలచియున్నట్లు కానవచ్చెను. ఊజాబోర్డును పరీక్షించగా ఆ జీవుడు తన సోదరి వివాహమును గురించి తన భావముల తెలుపదలచి యున్నట్లు స్థిరపడెను!

ఒక ముఖ్య సంఘటనము

సామాన్యముగా ప్రతిదినము ఉదయమునందు సుఖ్రాబాయి ద్వారా సమావేశములు జరుగుచుండినవి. ఒకనాడు ఆమె మాతో మాట్లాడుచు, తటాలున మాతో నిట్లనెను:— "ఈయన యెవరు? ఈమె తన భర్తతో మాట్లాడదలచుచున్నది!" ఇదిచాల ఆశ్చర్యకరమగు అసాధారణ సంఘటనము! ఆ ప్రక్కగదిలో కూర్చుండి "మరణానంతర జీవనము" ను గూర్చిన పుస్తకముల చదువుచుండిన యొక పార్సీ మహాశయుని భార్యయే ఆమెయై యుండవచ్చునని తలచితిని. అంతకు పూర్వము ఆమె కొన్నిసారులు తన భర్తతో సంభాషించి యుండెను. మరల అట్టి ఉద్దేశముతోనే ఆమెవచ్చి తన భర్తతో మాట్లాడ గోరియుండవచ్చును. చదువు కొను చోట తనకును ఆమె ఆకారము కనబడియుండెనని అతడు చెప్పెను. తరువాత ఆమె ఊజాబోర్డు సహాయమున అతనితో భాషించెను. ఈ కార్యము ఆ వృద్ధునకు అతని తండ్రి [illegible] అవసరమైనది.

[అసమాప్తము]

Printed and Published by G Ramakrishna Reddy a the Golkonda Power Press, Hyderabad Editor K Balakrishna Reddy